
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 24, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు



## నిండుకుండలా నాగార్జునసాగర్

26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

2లో...






# ఎట్టకేలకు రిజర్వేషన్లు.. నిర్ధారణ

భువనగిరి, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై ఉత్కంఠకు తెరపడే దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు. గత కొన్ని రోజులుగా జరిగిన చర్చల తర్వాత మంగళవారం ఉదయం వరకు సంబంధిత విభాగాలు మొత్తం గణాంకాల లెక్కింపును పూర్తి చేశాయి. గోప్యత కాపాడేందుకు సీల్డ్ కవర్లలో తుది గణాంకాలను రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు పంపించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

- అత్యంత గోప్యత ప్రదర్శిస్తున్న అధికారులు
- సీల్డ్ కవర్ లో వెళ్లిన గణాంకాలు
- భారీగా తారుమారు కానున్న అంచనాలు
- ఆశావహుల్లో ఉత్కంఠ
- నేడో, రేపో అధికారిక స్పష్టత
- ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురుచూపులు
- గణనీయంగా పడిపోయిన జనరల్ స్థానాలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రొటేషన్ లు పద్ధతిలోనే...!!
- గ్రామాల్లో వేడెక్కిన ఎన్నికల వాతావరణం

### జనరల్ స్థానాల్లో గణనీయ మార్పులు...

ఈ సారి సాధారణ (జనరల్) స్థానాలు గత ఎన్నికలతో పోలిస్తే గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అంచనా. ఎక్కువ గ్రామ పంచాయతీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయింపులు పెరగడం వల్ల అనేక మంది ఆశావహుల ప్రణాళికలు తారుమారయ్యే పరిస్థితి కనిపిస్తోంది. రాజకీయ విశ్లేషకులు ఈ పరిణామం స్థానిక సీనియర్ నాయకులపై కూడా ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. రొటేషన్ విధానంలో రిజర్వేషన్లు...ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు మాత్రం రొటేషన్ విధానం ప్రకారమే అమలులోకి రానున్నాయి. 2019 స్థానిక ఎన్నికల్లో ఎక్కడ రిజర్వు జరిగిందో, ఈ సారి అక్కడ సాధారణ కేటాయింపు, అలాగే పక్క గ్రామంలో రిజర్వేషన్ జరిగే విధంగా పద్ధతి కొనసాగించబడుతుంది. దీని కారణంగా కొన్ని గ్రామాల్లో అనూహ్య మార్పులు

2 లో..



# పత్తి రైతుకు.. కొత్త చిక్కు

- అక్టోబర్ నుండే పత్తి సేకరణ
- యాప్ పై ఏఈఓ లకు శిక్షణ
- ఈ సీజన్ నుండే స్లాట్ బుకింగ్ అమలు
- మద్దతు ధర పైకం రైతుల ఖాతాల్లో జమ

## పత్తి అమ్మాలంటే స్లాట్ బుకింగ్ తప్పనిసరి

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

ప్రతి సంవత్సరం పత్తి రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధిక వర్షాలు, వాతావరణంలో మార్పులు, పత్తి చేలకు తెగుళ్ల సోకడం తదితర సమస్యలతో నానా అవస్థలు పడుతున్నారు.

2 లో..





2 లో..

# పోలీస్ పహారాలో డెక్కన్

హుజూర్నగర్ (గరిడేపల్లి) సెప్టెంబర్23, ప్రభాతవార్త :

పాలకీడు మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో పోలీస్ పహారా కొనసాగుతోంది. మంగళవారం ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఫ్యాక్టరీ ఆవరణ మొత్తం పోలీసుల స్వాధీనంలో ఉంది. సోమవారం ఫ్యాక్టరీ లో ఆందోళనకారులు పోలీసులపై దాడి చేసిన విషయం తెలిసిందే. పోలీసులపై దాడి చేసిన ఆందోళనకారుల కోసం ప్రత్యేక పోలీసు బలగాలు

## ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసుకోవాలి

ఆలేరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు మంగళవారం



2వ పేజీలో..

## ఎట్టకేలకు రిజర్వేషన్లు నిర్ధారణ

### (మొదటి పేజీ తరువాయి..)

చోటుచేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

**రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ...**

ప్రభుత్వ ప్రకటన కోసం నేడో లేదా రేపో అధికారిక స్పష్టత వస్తుందన్న ఊహాగానాలతో అభ్యర్థుల శిబిరాలు ఉత్కంఠలో ఉన్నాయి. ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికల చర్చలు వేడెక్కి, పంచాయతీ స్థాయి జట్లలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది ఆశావహులు తక్షణమే వ్యూహాలను మార్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. పార్టీల వ్యూహాలు మార్పు దిశగా..కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వంటి ప్రధాన పార్టీలు అధికారిక లిస్టు వెలువడగానే వ్యూహాలు సవరించేందుకు సన్నాహకాలు చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల శాతం పెరగడం వల్ల పల్లెల్లో బలమైన స్థానిక నాయకులకు మద్దతు సమీకరణాలు మారవచ్చని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**ప్రజల్లో ఆసక్తి...**

గ్రామాల్లో రిజర్వేషన్ల చర్చలు ఊపందుకోవడంతో స్థానిక ప్రజల్లో ఆసక్తి పెరిగింది. పంచాయతీ రాజ్ విభాగం వర్గాలు చెబుతున్న దాని ప్రకారం, మొత్తం గ్రామ పంచాయతీల సంఖ్య, వార్డుల విభజన, మహిళా రిజర్వేషన్ల శాతం వంటి గణాంకాలను కూడా ఈ సారి సమగ్రంగా ప్రకటించనున్నారు.గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కి, అభ్యర్థుల వ్యూహాలు సవరించుకునే పరిస్థితి.ప్రధాన పార్టీలు బలమైన స్థానిక సమీకరణాలను పునర్వ్యవస్థీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయి.

**గ్రామపంచాయతీ ఎన్నికల్లో 2019లో రిజర్వేషన్లు ఇలా....**

2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో రిజర్వేషన్లు ఇలా అమలు చేశారు. ఎస్టి జనరల్ కేటగిరికి 24 ,ఎస్టీ మహిళా కేటగిరికి 23 ,ఎస్సీ జనరల్ కేటగిరికి 31, ఎస్సీ మహిళా కేటగిరీ కి 31, బిసి జనరల్ కేటగిరికి 56, బీసీ మహిళ కేటగిరి కింద 55 స్థానాలను రిజర్వేషన్లు అమలు చేశారు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో కొనసాగుతున్న గుండాల మండలం ఎన్నికల నిర్వహణ సమయంలో జనగామ జిల్లాలో కొనసాగుతుంది. గుండాల మండలంలోని 20 గ్రామపంచాయతీలో ఎస్సీ , 2,ఎస్సీ మహిళా కేటగిరికి 2 ,బీసీ జనరల్ కేటగిరికి 3 ,బీసీ మహిళా కేటగిరికి 3 చొప్పున రిజర్వేషన్లు అమలు చేశారు. ఇదిలా ఉంటే ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 73 మండలాల్లోని 17 30 గ్రామపంచాయతీల్లో,722 ఎంపీటీ స్థానాల్లో, 17500 వార్డు స్థానాలకు 2019లో ఎన్నికలు జరిగాయి. త్వరలో జరగనున్న ఎన్నికల్లో 73 మండలాల పరిధిలోని 1782 గ్రామపంచాయతీల్లో,15,586 వార్డు స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి .ఇందులో నల్గొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీల్లో, 74 94 వార్డు స్థానాలకు ,సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీల్లో, 4388 వార్డు స్థానాల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీల్లో,3704 వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి.

## పత్తి రైతులకు కొత్త చిక్కు

### (మొదటి పేజీ తరువాయి..)

ఒక సమస్యను అధిగమించగానే మరొక సమస్య వచ్చి మీదపడడంతో పత్తి రైతులు కోలుకోలేకపోతున్నారు. అధిక వర్షాలు వాతావరణంలో మార్పు తో పత్తి చేనుకు పలు రకాల తెగుళ్లు సోకడంతో నివారణ చర్యల్లో నిమగ్నమైన రైతులకు ఈ ఏడాది పత్తి అమ్మకాలకు కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు. దీంతో చదువురాని రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పత్తి అమ్మాలంటే ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. వారం రోజులు ముందుగానే స్లాట్ బుకింగ్ చేసుకుంటే పత్తి కొనుగోలు చేస్తారు. లేనిపక్షంలో రైతులకు ఇబ్బందులు తప్పవు. ఈ మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కపస్ కిసాన్ అనే ప్రత్యేక మొబైల్ యాప్ ను ప్రవేశపెట్టి అందుబాటులోకి తెచ్చింది. ఈ సీజన్ నుండే మొబైల్ యాప్ విధానము అమల్లోకి వస్తుందని అధికారులు పేర్కొన్నారు. స్లాట్ లో నిర్దేశించిన సమయం ప్రకారం రైతులు పండించిన పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకొని వెళ్ళాలి. చదువుకొని రైతులకు స్లాట్ బుకింగ్ సమస్యగా తయారైంది. బుక్ చేసుకున్న తర్వాత సమయానికి పత్తి పంటను తీసుకొని కొనుగోలు కేంద్రాలకు వెళ్లకపోతే స్లాట్ రద్దు అవుతుంది. తర్వాత పరిస్థితి ఏంటి అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అవసరం అనుకుంటే మరొక వారం వేచి చూసి స్లాట్ మరోసారి బుకింగ్ చేసుకుని పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలి. చదువురాని రైతుల వద్ద స్మార్ట్ ఫోన్లు ఉండవు. ఇది కూడా రైతులకు సమస్యగా మారింది. స్లాట్ బుకింగ్ చేయగానే దూర ప్రాంతాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాలకు పత్తి తీసుకెళ్లాలంటే రైతులు అంతగా ఆసక్తి చూపరు. అక్టోబర్ నుండే పత్తి కొనుగోలు చేసేందుకు సీసీఐ నిర్ణయించింది. కాగా స్లాట్ బుకింగ్ విధానాన్ని తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు వ్యతిరేకిస్తున్నారు. ఈ విధానం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. స్లాట్ బుకింగ్ చేసిన తర్వాత ట్రాన్స్పోర్ట్ , కూలీల సమస్య ఏర్పడితే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతు సంఘాల నాయకులు వ్యతిరేకిస్తుండడంతో అధికారులు కూడా ప్రభుత్వానికి విషయాన్ని తెలియపరిచారు. పత్తి కొనుగోలుకు మరి కొంత సమయం ఉన్న నేపథ్యంలో ఏం జరుగుతుందో వేచి చూడాలి అని రైతులు అంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెద్ద సంఖ్యలో రైతులు పత్తి సాగు చేశారు. సూర్యాపేట జిల్లా లో 83 వేల 923 ఎకరాలలో, నల్లగొండ జిల్లాలో 5,68,010 ఎకరాలలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,13,190 ఎకరాలలో పత్తి సాగు చేశారు. ప్రస్తుతము పత్తి చేలకు రసం పీల్చే పురుగు, పేను బంక, తెల్ల దోమ, పచ్చ పురుగు, పిండి నల్లి తదితర తెగుళ్లు సోకడంతో రైతులు నివారణ చర్యల్లో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలోనే పత్తి అమ్మకాలకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలంటే రైతులకు మరొక సమస్య వచ్చి మీద పడింది. ఇది ఇలా ఉండగా పత్తి రైతులు నష్టపోకుండా సిసిఐ చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. అక్టోబర్ నుంచి పత్తి కొనుగోలు ప్రారంభించాలని అన్నారు. సెప్టెంబర్ 19న పత్తి సేకరణకు సంబంధించి సీసీఐ, రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల పలు సూచనలు చేశారు. పత్తి ఉత్పత్తి, మద్దతు ధర, మార్కెట్ ధర, రైతులకు చెల్లింపులు, జిన్నింగ్, ప్రాసెసింగ్, మిల్లుల ఏర్పాట్లు, రవాణా సమస్యలు, డిజిటలైజేషన్, రైతుల రిజిస్ట్రేషన్, స్థానిక కమిటీలు,పలు సూచనలు చేశారు. రైతులు పత్తి అమ్మాలంటే స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉన్నందున కపాస్ కిసాన్ యాప్ పై వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నారు. విస్తరణ అధికారులకు శిక్షణ ఇస్తేనే రైతులకు వివరించే అవకాశం ఉంటుంది. అవగాహన కల్పిస్తారు. తద్వారా రైతులు ఇబ్బందులు లేకుండా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. ఎల్ 1, ఎల్2 స్లాట్ బుకింగ్ లతో రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉండడంతో తక్కువ దూరంలోనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలను కూడా పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటుంది. రైతుల ఆధార్ కార్డులను ధ్రువీకరించుకున్న తర్వాతే రైతుల ఖాతాల్లో కనీస మద్దతు ధర నిధులు జమ చేస్తారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా భూ యజమాని అనుమతితో కౌలు రైతులు కూడా ఓటిపి పొందే వెసులుబాటు కల్పించారు. అన్ని పత్తి కొనుగోలు కేంద్రాల్లో పర్యవేక్ష కమిటీలను ఏర్పాటు చేయాలని రైతుల ఫిర్యాదుల పరిష్కారం నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్లు, వాట్సాప్, హెల్ప్ లైన్ నెంబర్లు అందుబాటులో ఉంచుతున్నారు. ఏ సమస్య వచ్చిన రైతులు వెంటనే సదరు నెంబర్లకు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవచ్చు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలు జిన్నింగ్ ప్రాసెసింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా రైతుల ఎంఎస్పి రక్షణకు రాష్ట్ర జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. రవాణా సమస్య ఏర్పడకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అదే విధంగా సిసిఐ టెండర్ నిబంధనలు పారదర్శకంగా ఉండేలా చూడాలని ప్రభుత్వము అధికారులను ఆదేశించింది. పత్తి కొనుగోలు విషయంలో ఎక్కడ సమస్యలు తలెత్తకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా అక్టోబర్ నుండి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు వివిధ పనులలో బిజీగా ఉంటున్న నేపథ్యంలో స్లాట్ బుకింగ్ యాప్ పై శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడంతో ఏఈఓ లపై మరింత పని భారం పెరుగుతుంది. ఇప్పటికే పంటల వివరాల నమోదు, వ్యవసాయ భూములు సర్వే నంబర్ల వారీగా నమోదు, రైతులకు యూరియా సరఫరా చేయడంలో బిజీగా ఉన్న ఏఈఓ లకు, వ్యవసాయ శాఖ అధికారులకు కపస్ కిసాన్ యాప్ పై శిక్షణ మరో భారంగా పరిణమించింది. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తిన ఏ ఈ ఓ లే బాధ్యత వహించాల్సి ఉన్నందున యాప్ విధానం అమలుపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకొని తద్వారా రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది.

## ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసుకోవాలి

ఆలేరు మండలం మదనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయో స్థానిక తహసిల్దార్ని అడిగి తెలుసుకున్నారు అన్ని ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని వాటి బిల్లు ఎప్పటికప్పుడు లబ్ధిదారుల అకౌంట్లు పడుతున్నాయా లేదా చెక్ చేయాలని తెలిపారు గ్రామంలో ఎందిరా మైండ్లు నిర్మించుకుంటున్న గౌరమ్మ ఇంటి పనులను పరిశీలించారు ఇసుక ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుందని తెలిపారు ఎంతకి కొనుగోలు చేశారు మేస్త్రీకి కట్టడానికి ఎంత మాట్లాడారు అని అడిగారు ఇంటి ప్లాన్ పూర్తి లావు వరకు అయిపోయింది ఇక చిన్న చిన్న పనులు ఉన్నాయని కాబట్టి ఇది కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు ఎప్పుడూ గృహప్రవేశం అని అడిగారు దసరా గృహప్రవేశం చేసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే గృహప్రవేశానికి వస్తానని చెప్పారని లబ్ధిదారులు తెలిపారు.

ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వి. ఆంజనేయులు, ఆర్ ఐ భద్రయ్య, పంచాయతీరాజ్ సెక్రెటరీ సర్వన్ నాయక్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పహారాలో డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ

### (మొదటి పేజీ తరువాయి..)

గాలిస్తున్నాయి. నిన్న జరిగిన సంఘటనలో దాడికి పాల్పడిన కొంతమంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. డెక్కన్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉత్తర ప్రదేశ్ కి చెందిన కార్మికుడు వినోద్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలంటూ కార్మికులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఆందోళనకారులు కొంతమంది పోలీసులపై దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనలో ఒక ఎస్ఐ ఇద్దరు కానిస్టేబుల్ కు గాయాలు కాగా, పోలీసు వాహనం ధ్వంసమైన విషయం విధితమే. జరిగిన సంఘటనను జిల్లా ఎస్పీ నరసింహ సీరియస్ గా తీసుకున్నారు. పోలీసులపై దాడికి పాల్పడిన ఆందోళనకారులను గుర్తించేందుకు వీడియో టేపులను, సీసీ కెమెరాలను పోలీసు యంత్రాంగం పరిశీలిస్తుంది. దీని ద్వారా దాడికి పాల్పడిన కొంతమంది ఆందోళన కారులను ఇప్పటికే పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. డెక్కన్ ఫ్యాక్టరీలో మరో సంఘటన జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీస్ పికెట్ నిర్వహిస్తున్నారు. ఆందోళనకు దిగిన కార్మికులంతా ప్రస్తుతం ఫ్యాక్టరీల్లో లేరని తెలిసింది. సంఘటన జరిగిన అనంతరం కార్మికులంతా తమ రాష్ట్రాలకు వెళ్లారా లేదా ఇక్కడే ఎక్కడైనా తలదాచుకున్నారా..? అనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ధర్నా చేస్తున్న ఆందోళన కారులలో ఎవరైనా ఉద్దేశపూర్వకంగా పోలీసులపై దాడికి పాల్పడ్డారా అనే కోణంలో కూడా పోలీసులు ఆరాతీస్తున్నట్లు తెలిసింది. గతంలో ఎన్నడూ జరగని విధంగా డెక్కన్ ఫ్యాక్టరీలో కార్మికులు పోలీసులపై తిరగబడటం, దాడికి పాల్పడటం, పోలీసు వాహనాన్ని ధ్వంసం చేయటాన్ని పోలిసి యంత్రాంగం సీరియస్ గా తీసుకుంది. గతంలో ఫ్యాక్టరీలలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు కార్మికులు శాంతియుతంగా చర్చలు జరిపి తద్వారా బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రాధాన్యత ఇచ్చేవారు. సోమవారం ఫ్యాక్టరీలో జరిగిన పోలీసులపై దాడి గతంలో ఎన్నడు జరగకపోవడంతో ఈ సంఘటన సంచలనం కలిగించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీలలో, రైస్ మిల్లులలో సుమారు 5 వేల మంది ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నట్లు అంచనా. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన సంఘటనతో ఉలిక్కిపడిన పోలీసు యంత్రాంగం ఇతర రాష్ట్రాల నుంచి ఎంతమంది కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారు వారి వివరాలు, వారి కుటుంబ నేపథ్యం, ఆయా రాష్ట్రాల్లో వారిపై ఏమైనా కేసులు ఉన్నాయా, ఎలాంటి నేపథ్యం కలిగిన వారు అనే విషయాలపై పోలీసు యంత్రాంగం దృష్టి పెట్టినట్లు తెలిసింది. మరోసారి ఇటువంటి సంఘటన చోటు చేసుకోకుండా అవసరమైన కఠిన చర్యలను అమలు చేసేందుకు పోలీసులు సిద్ధపడుతున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఉమ్మడి నల్గొండ జిల్లాలో పనిచేస్తున్న కార్మికుల పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ డెక్కన్ ఫ్యాక్టరీలో కార్మికులకు, సంబంధిత నిర్వహణ ఏజెన్సీ కి, యాజమాన్యానికి మధ్య తలెత్తిన వివాదం పోలీసులపై దాడి జరగడంతో ఆ శాఖకు సవాల్ గా మారింది. ప్రస్తుతం డెక్కన్ ఫ్యాక్టరీలో మంగళవారం గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పికెట్ నిర్వహిస్తున్నారు.

## నిండుకుండలా నాగార్జునసాగర్

### 26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

### సాగర్ జలాశయానికి 3,42,506 క్యూసెక్కుల ఇన్ ఫ్లో..

### 586.50 అడుగుల వద్ద జలాశయం నీటి మట్టం

**నాగార్జునసాగర్... ప్రభాతవార్త సెప్టెంబర్ 23**

కృష్ణానది పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువనున్న జలాశయాలు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాజెక్టులన్ని నిండి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు.మంగళవారం సాయంత్రానికి శ్రీశైలం జలాశయం క్రస్ట్ గేట్లు మరియు కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ మొత్తం 3,42,506 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు వచ్చి చేరుతుండటంతో ఎన్ఎస్పి అధికారులు 26 క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.అందులో 12గేట్లను 5 అడుగులు 14 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2,93,262 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 586.50 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 302.9125 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,495 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 3549 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 300క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 3,42,506 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# చోరీ కేసులో ముగ్గురు అంతరాష్ట్ర దొంగల అరెస్ట్

**.. 66.50 లక్షల నగదు రికవరీ ..**
**నిందితులంతా రాజస్థాన్ వాసులు**
**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**మిర్యాలగూడ. సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** మిర్యాలగూడ పట్టణంలో వైష్ణవి గ్రాండ్ హోటల్లో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురు అంతర రాష్ట్ర దొంగలను మంగళవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వివరాలు వెల్లడించారు. ఈ నెల 5వ తేదీ రాత్రి వైష్ణవి హోటల్ నిర్వాహకుడు రవి మొదటి అంతస్తులోని తన గదిలో రూ. 80లక్షల నగదు దాచి ఉంచి ఇంటికి వెళ్ళాడు. కాగా తెల్ల వారు జామున గుర్తు తెలియని వ్యక్తి గదిలోకి వెళ్లి 80లక్షల నగదు ఎత్తు కెళ్లాడు. బాధితుడు రవి పిర్యాదు మేరకు భారీ దొంగతనం కేసును ఛాలెంజ్ గా తీసుకున్న మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు దొంగలను గుర్తించేందుకు నల్గొండ సీసీఎస్ ఇన్స్ పెక్టర్ జితేంద్ర రెడ్డి, మిర్యాలగూడ టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, హాలియా సీఐ సి. సతీష్ రెడ్డి, ఎస్సై డి. విజయ్ కుమార్ పోలీస్ సిబ్బందితో నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బృందాలు మిర్యాలగూడ, సూర్యపేట, ఖమ్మం సహా ఏపీలో ని జగ్గయ్యపేట జిల్లాల పరిధిలో సీసీ కెమెరాలు పరిశీలించగా దొరికిన ఆధారాల మేరకు నిందితుల కోసం ఆంధ్రప్రదేశ్, రాజస్తాన్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో పర్యటించారు. అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నేరస్తులు రాజస్థాన్, మహారాష్ట్ర సరిహద్దులోని సమస్యత్మక ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జూలురు జిల్లా, రానివాడ మండలం, కోర్కా గ్రామానికి చెందిన మహమ్మద్ రహీం (45), మమ్మద్ ఇక్బాల్ ఖాన్, మమ్మద్ లాలూ ఖాన్ లు టిఫిన్ సెంటర్ టీ స్టాల్ నిర్వాహకులు. వీరిలో ప్రధాన నిందితుడైన మహమ్మద్ రహీం ఖాన్ మిర్యాలగూడ పట్టణం లోని వివిధ ప్రాంతలతో పాటు వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ ముందు టీ స్టాల్ లో టీ మాస్టర్ గా పనిచేసినాడు. అదే సమయంలో వైష్ణవి హోటల్ కు సంబందించిన లావాదేవిలు డబ్బు దాచే చోటు వివరాలు తెలుసు కొని పెద్ద మొత్తంలో డబ్బు దొంగిలించాలని పదకం వేశాడు. ఇందుకోసం







రాజస్తాన్ కు చెందిన పాత నేరస్తులు ఇక్బాల్ ఖాన్, లాలూ ఖాన్ లతో స్కచ్ వేసి ముగ్గురు కలిసి డబ్బు దొంగిలించారు. దొంగిలించిన సొత్తును జగ్గయ్యపేటలోని దుర్గారావుపేటలోని ఇంట్లో దాచి పెట్టారు. దోచిన సొమ్ములో తలా కొంచెం డబ్బులు తీసుకొని వారి సొంత గ్రామాలకు వెళ్లారు. విషయం గుర్తించిన ప్రత్యేక పోలీసు బృందాలు ఇట్టి దొంగల ముఠా పై నిఘా ఉంచి జగ్గయ్యపేటలో దాచి ఉంచిన డబ్బుల కోసం వస్తున్నారన్న సమాచారం మేరకు ముగ్గురిని వల పన్ని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ. 66.50 లక్షల నగదు, ఒక బైక్, స్క్రూ డ్రైవరు, సుత్తి, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కేసు ను చేదించడం లో ప్రతేక ప్రతిభ కనపరిచిన డి.ఎస్.పి రాజశేఖర రాజు, నల్గొండ సిసిఎస్ సీఐ జితేందర్ రెడ్డి, మిర్యాలగూడ వన్ టౌన్. టూ టౌన్ సిఐలు నాగభూషణ రావు, సోమ నరసయ్య.హాలియా సీఐ సతీష్ రెడ్డి, సిసిఎస్ ఎస్సై విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ జి.విష్ణు వర్ధన గిరి, రామ్ ప్రసాద్, వహీద్ పాషా, వెంకట్, సాయి, విజయ్, ఫయాజ్, పుష్పగిరి, మహేష్, జునైద్, దస్తగిరి సిసిఎస్ కానిస్టేబుల్ నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్ లను జిల్లా ఎస్పీ, శరత్ చంద్ర పవర్ ప్రత్యేకంగా అభినందించి రివార్డులను అందజేశారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని సంతకాల సేకరణ

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమానికి సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. మునుగోడు నుండి పలివెల, ఇప్పర్తి, కిష్టాపురం గ్రామాల మీదుగా పేరపల్లి, బొంగుని చెరువు, వెలిమినేడు రూట్లో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఆయా గ్రామాల్లో బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, వ్యాపారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలువురు విద్యార్థులు చదువు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. కావున ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు కూనూరు గణేష్, గోలి



సాయికిరణ్, శవగాని కరుణాకర్, అంజయ్య, యాదయ్య, పవన్, శశాంక చారి, సత్తయ్య, మధు, భరత్, రామ్, కిరణ్, సుధాకర్, శివకుమార్, వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల, సమాచార పౌర సంబంధాల శాఖ మాజీ మంత్రి, తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి మంగళవారం హైదరాబాద్ లోని



మాజీ మంత్రిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన మాజీ మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ రాష్ట్రప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షి ంచారు.

## దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి !!



ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ ఆకాంక్షించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో హనుమాన్ వెల్ఫేర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారి ప్రతిమను ఆయన దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

### ఆర్థిక ఇబ్బందులతో వివాహిత ఆత్మహత్య

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డులో చోటుచేసుకుంది, స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో ఆర్థిక సమస్యల కారణంగా రామసాని అక్షయ రెడ్డి (33), భర్త అనిల్ రెడ్డి మంగళవారం తెల్లవారు జామున 6:30 నిమిషాలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో చూసి ఉరి పెట్టు కున్నట్లుగా తెలియజేశారు, మృతురాలి తల్లి పిసాటి సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.



## గాయత్రి అలంకారంలో అమ్మవారు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 23**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మండలమంతటా ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహింప బడుతున్నాయి. నవరాత్రులలో రెండవ రోజు అయిన మంగళ వారం అమ్మవారు భక్తులకు గాయత్రీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. వివిధ ఆలయాలు, మండపాలలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాలను గాయత్రీ దేవి అలంకారంలో తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని వాసవిభవన్లో పట్టణ మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక వ్యాపారవేత్త రేపాల శివశంకర్ చైతన్య దంపతులు అమ్మవారికి ప్రత్యేక ప్రాతః కాల పూజలు నిర్వహించారు. 13వ వార్డులో కనకదుర్గ నగర్ లోని మండపంలో వేంచేసి ఉన్న అమ్మవారి సన్నిధిలో చెరువుగట్టు దేవాలయ మాజీ ధర్మకర్తలు రాధారపు బిక్షపతి విజయలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ వారికి వేద ఆశీస్సులు అందించారు. కమిటీ సభ్యులు అమ్మవారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల దసరగుడి మండపంలో ఘనంగా పూజలు నిర్వహించారు. నార్కట్పల్లి శివారులోని చింతల్ లో అమ్మల కోవెల దేవాలయంలో ఆలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణ రుక్మినీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి సన్నిధిలో గురిజ అశోక్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పలువురు భక్తులు దీక్ష కంకణాలను ధరించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో సేవించుకుంటున్నారు. దాతలు పలువిధాలుగా ఉత్సవాలకు సహకరించి తమ భక్తిని చాటుకుంటున్నారు.

## నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అరెస్ట్

**నల్లగొండ, ప్రభాతవార్త సెప్టెంబరు 23 :** హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో అదుపులోకి తీసుకుని నల్లగొండకు తరలించిన పోలీసు"మార్వాడీ గో బ్యాక్" నినాదాలపై కేసులు - పలు ఫిర్యాదుల ఆధారంగా చర్యలు...వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద, పలు సంఘాల పరామర్శ...ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివ, హ్యూమన్ రైట్స్ సిబ్బంది మహమ్మద్ అలీ పరామర్శ...పిడమర్తి రవి అరెస్ట్ అప్రజాస్వామిక చర్య...తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేతను ఇలా అరెస్ట్ చేయడం తగదని విమర్శలు చేసిన వివిధ సంఘాల నేతలు...

# మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం తనిఖీ చేసి జిల్లా ఎస్పి నరసింహ

**మునగాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
పోలీస్ కార్యాలయాల తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ మునగాల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు.తొలుత కార్యాలయం ప్రాంగణంలో ఆయన మొక్కను నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులు,కోర్టు విధులను, ఎన్ఫోర్స్మెంట్ రికార్డుల ను తనిఖీ చేసినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్ల పని తీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సర్కిల్ అధికారిని ఆదేశించారు.కార్యాలయం లో రికార్డుల నిర్వహణ పటిష్టంగా పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు సమిష్టిగా పని చేయాలని సూచించారు. అధికారుల పర్యవేక్షణ పటిష్టంగా ఉన్నప్పుడే కింది స్థాయిలో పని ప్రజలకు విలువైన సేవలు అందుతాయని, సిబ్బంది పటిష్టంగా పనిచేస్తే



కేసులు పెండింగులు తగ్గుతుందని సూచించారు. జాతీయ రహదారి ఎక్కువగా ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఐ, స్థానిక ఎస్సైని ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు భద్రతా సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. విజయవాడ హైదరాబాద్ లను కలిపే ప్రధాన రహదారి ఉన్నందున అక్రమ రవాణా జరగకుండా



నిఘా పటిష్టంగా ఉంచాలని తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సర్కిల్ ఎస్సైలు, సూర్యాపేట , నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్, మోతే ఎస్ఐ అజయ్, డిసిఆర్బి ఎస్ఐ యాకూబ్, డిసిఆర్బి ఏఎస్ఐ అంజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ రెడ్డి, సిసి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## చెస్ క్రీడలో అభినవ్ పేరు చిరస్మరణీయం

**కోదాడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
చెస్ క్రీడలో ఆసియన్ ఛాంపియన్ మేకల అభినవ్ పేరు చిరస్మరణీయమని టి పిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. మంగళవారం చెస్ ఆసియన్ ఛాంపియన్ మేకల అభినవ్ 24 వ వర్ధంతి సందర్భంగా స్థానిక బాలుర పాఠశాల ఎదురుగా ఉన్న అభినవ్ విగ్రహానికి తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు,అరుణ పట్టణ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యంలోనే అంతర్జాతీయ క్రీడాకారుడిగా ఎదిగి ఎన్నో ఛాంపియన్‌షిప్ లు సాధించి కోదాడ పట్టణానికి, రాష్ట్రానికి, భారతదేశానికి ప్రపంచంలో గుర్తింపు తెచ్చిన గొప్ప క్రీడాకారుడు అభినవ్ అన్నారు. గ్రాండ్ మాస్టర్ గా ఎదిగే దిశలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెంది క్రీడా రంగానికి తీరని లోటు మిగిల్చారన్నారు.నేటి యువ క్రీడాకారులు అభినవ్ ఆశయాలను సాధించాలన్నారు.అభినవ్ తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు అరుణ దంపతులకు ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో



రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీసర్పంచ్ పారా సీతయ్య,పైడిమర్రి సత్తిబాబు,రావెళ్ల సీతారామయ్య,బొలిశెట్టి కృష్ణయ్య,దేవరపల్లి నాగమల్లేశ్వరి,రామినేని శ్రీనివా సరావు,హెచ్‌ఆర్ రాజేష్,వీరబాబు,వేనేపల్లి శ్రీనివాసరావు,గంధం యాదగిరి,సంగిశెట్టి గోపాల్, పిట్టల భాగ్యమ్మ,పంది తిరపయ్య,విద్యాసాగర్ రావు, జగన్మోహన్ రావు, రాము,కీతా వెంకటేశ్వర్లు,సుందర వెంకటేశ్వర్లు తదితరు లు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవిగా వాసవి మాత

**కోదాడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు స్థానిక కోదండ రామాలయం ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున నుండి అమ్మవారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణ అవోపా సహకారంతో దేవాలయకమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని అవోపా వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ చంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు కందిబండ వెంకటేశ్వరరావు లు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా,నిర్వాహక కమిటీ నారాయణరావు,పైడిమర్రి వెంకటనారాయణ,వెంపటి ప్రసాద్,పత్తి నరేందర్, అవోపా బాధ్యులు చారుగుండ్ల రాజశేఖర్,ఓరుగంటి శ్రీనివాస్,వన్డే రవికుమార్,ఇమ్మడి అనంతచక్రవర్తి,వంగవీటి భరత్‌చంద్ర,గరిన శ్రీనివాసరావు,బొగ్గవరపు రామ్మూర్తి, భక్తులు పాల్గొన్నారు. అనంతరం చండీ హోమ కార్యక్రమం నిర్వహించబడింది.

## గాయత్రి దేవిగా భక్తులకు దర్శనం

**నడిగూడెం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
మండలంలో దేవీనవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. మంగళవారం దుర్గాదేవి గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు.మండలంలోని రామాపురం, సిరిపురం, చాకిరాల,శ్రీరంగాపురం,తెల్లబెల్లి,శ్రీరంగాపురం,రత్నవరం తదితర గ్రామాలలో వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలు దేవాలయాలలో కూడా ఈవేడుకలు జరిగాయి.పురోహితులు ఎంతోనిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. తీర్థప్రసాదాలు వియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## బ్రిడ్జి నిర్మాణం ఆవశ్యం

**నడిగూడెం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెం చౌదరి చెరువు నుండి కలకోవ గ్రామానికి వెళ్లాలంటే ప్రజలకు ఇబ్బందిగా మారింది. చెరువు నిండినప్పుడల్లా సమస్య ఏర్పడుతుంది.నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది తప్పడం లేదు. బ్రిడ్జి నిర్మాణం చేపడితే తప్ప ఇబ్బందులు తొలగవు. నిత్యం చెరువు గుండా కలకోవ గ్రామానికి అదేవిధంగా వ్యవసాయ భూముల వద్దకు రైతులు వెళ్తుంటారు.చెరువు నిండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. తప్పని పరిస్థితుల్లో నీళ్లలో నుండి వెళ్తున్నారు. ద్విచక్ర వాహనాల లోకి నీళ్లు వెళ్లి వాహనాలు దెబ్బ తింటున్నాయి.బ్రిడ్జి నిర్మించాలని గతంలో పలుసార్లు ప్రభుత్వానికి అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వర్షాకాలంలో సమస్య ఏర్పడుతుంది.చెరువులో నీటి సామర్థ్యం తగ్గినప్పుడు రాకపోకలకు అంతగా ఇబ్బంది ఉండదు.ప్రతి సంవత్సరం వర్షాకాలంలో మాత్రం ఇబ్బందులు తప్పడంలేదు.వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## రికార్డ్ స్థాయిలో రాజపేట లో వర్షపాతం

**రాజపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



రాజపేట మండలంలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు అయింది. సోమవారం జరిగిన వర్షపాతం నమోదు వివరాలను మంగళవారం ఏఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. పాముకుంట పరిధిలో సుమారు 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా రాజాపేట పరిధిలో 11.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది.గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు కావడం విశేషం.




## 1.5 క్వింటాళ్ల గంజాయి పట్టివేత

**కోదాడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



గుర్తు తెలియని వ్యక్తులు పడవేసిన ఒకటిన్నర క్వింటాళ్ల గంజాయిని పట్టణ పోలీసులు పట్టుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల పెట్రోల్ బంక్ సమీపంలోని మామిడికాయల గోడౌన్లో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియ వ్యక్తులు గంజాయి పడవేసినట్లు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు గోడౌన్ దగ్గరికి వెళ్లి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ గంజాయి కి సంబంధించి పోలీసులు సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**చిలుకూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



చిలుకూరు మండల కేంద్రంలోని కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. వాసిరెడ్డి కృష్ణారావు లావణ్య,కుక్కు శ్రీనివాసరావు శారద దంపతులు అన్నదాతలు ప్రత్యేకంగా స్వామి అభిషేకాలు ఆకుపూజలు చేశారు. ఆశ్వీయుజ మాసం మొదటి మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్యదర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు చేశారు.ముందుగా ఆలయ ప్రాంగణంలో 41 సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణము ఏర్పాటు చేశారు.కోలాట బృందం మహిళలభజన కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అర్చకులు రజనీకాంత్ ఆశ్చర్యఆలయ కమిటీ కోడారు వెంకటేశ్వర్లు. కట్టెకోళ్ల చంద్రయ్య,లక్ష్మయ్య,దొడ్డ వెంకటి,వీరభద్రం,సమ్మిరెడ్డి, గోపయ్య, సుశీల,లక్ష్మి,రోజా భవాని, మంగమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల సంతాపం

**నడిగూడెం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన మిండే స్వరాజ్యం గత కొంతకాలంగా అనారోగ్యాన్ని గురై బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకట్‌రెడ్డి,జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, ఆదర్శ రైతు మార్చెట్టి నరసింహారావు ,ఈదా వెంకటరెడ్డి, యాదవ సంఘం నాయకులు గంధం కోటయ్య ,మునగా గోవిందు , మిండే శీను,కట్టబోయిన బక్కయ్య,రాజుల గురుస్వామి,తోడేటి వెంకటేశ్వర్లు ,బండారు వీరబాబు యాదవ్,భారీ వెంకన్న,తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు. మృతుని భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతునికి ఇద్దరు కుమారులు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. గ్రామంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు అని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# పెన్షన్ దారులకు న్యాయం చేయడంలో సీఎం విఫలం: మందకృష్ణ మాదిగ

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:**
పెన్షన్ దారులకు న్యాయం చేయడంలో సీఎం విఫలమయ్యాడని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ హాలియాలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి గార్డెన్ లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయూత పెన్షన్లు పెంచకుండా రేవంత్ రెడ్డి మోసం చేశాడని, 2023 ఎన్నికల సమయంలో నవంబర్ లో నాకు ఓటు వేయండి డిసెంబర్ లో పెరిగే పెన్షన్లు తీసుకోమని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఓట్లు దండుకున్నాక దారుణంగా మోసం చేశాడని అన్నారు. పెన్షన్లు పెంచడమే లేదా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం మీద నుండి దిగిపోవడమో తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పెన్షన్ల గురించి మాట్లాడకుండా కేసీఆర్ మోసం వహించడం దుర్మార్గం అని, ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పెన్షన్ దారుల పక్షాన నిలవడంలో విఫలమైందని అన్నారు. రేవంత్ , కేసీఆర్ పేద వర్గాలకు చెందిన వాళ్ల కాదు కనుక పేద



వర్గాలకు చెందిన పెన్షన్ దారుల గోడు పట్టడం లేదని అన్నారు. పేద వర్గాలకు చెందిన బిడ్డగా పెన్షన్ దారులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఈ పోరాటాన్ని ముందుకు నడిపిస్తున్నామని అన్నారు. వికలాంగులకు 6000, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మిగతా పెన్షన్ దారులకు 4000 ఇవ్వాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను సాధించేంతవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అక్టోబర్ 6 నుండి నవంబర్ 6 వరకు నెల రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో దీక్షలు చేపడుతామని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి అన్ని మండలాల నుండి పెన్షన్ దారులు పెద్ద ఎత్తున



తరలివచ్చారు. సమావేశానికి జుబీశీ మహిళా జిల్లా అధ్యక్షురాలు చైతన్య రెడ్డి అధ్యక్షత వహించగా మండల అధ్యక్షుడు బాలకృష్ణ స్వాగత ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో బీశీశీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద్ మాదిగ, రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి, జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, మండల ఇంచార్జి పోలేని యాదయ్య మాదిగ, నాయకులు గార్లపాటి ప్రసాద్, గడుసు సైదిష్ మాదిగ, తరి ఏడుకొండలు మాదిగ, ఏర్పుల వెంకటయ్య మాదిగ, మడుపు శ్రీనివాస్ మాదిగ, కళ్యాణ్ మాదిగ, నాయకులు రాజు, లక్ష్మి , ఇందిరా, కమలమ్మ , మల్లయ్యా, తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగాఉండండి.



**త్రిపురారం. ప్రభాతవార్త:**
సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహనతోకూడిన అప్రమత్తత తో వ్యవహరించాలని ఎస్ఐ క్రైగూ రి నరేష్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు వినియోగదారులకు కస్టమర్ సర్వీస్ సెంటర్ తదితర సేవా రంగాల నుండి ఓటీపీలు చెప్పమని వస్తున్న తప్పుడు ఫోన్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండి 1930 కి సమాచారం అందించాలన్నారు. ఆన్ లైన్ అరెస్టులు మోసపూరితమైన ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు స్పందించకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈజీ మని కి అలవాటు పడిన కొందరు కేటుగాళ్లు సాంకేతికతను అందుబాటులోకి తెచ్చుకొని వాటితో మోసాలకు పాల్పడవచ్చన్న వారి చర్యలను నియంత్రించేలా వ్యవహరించాలన్నారు. అనామక ఫోన్ కాల్స్ కు స్పందించవద్దని, అపరిచిత వ్యక్తులు పంపించే ఏ లాంటి లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శేఖర్,శ్రీనివాస్, రవి, తేజశ్విని, శ్రావణి, ఇబ్రహీం తదితరులున్నారు.

## గర్భకోశ నివారణ కు చర్యలు తీసుకోండి.

**నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్23**
పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ నిర్వహించిన నిడమనూరు మండల పరిధిలోని పశు ఆరోగ్య ఉపకేంద్రం ఊట్కూరు గ్రామంలో మంగళవారం పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణకు క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.రమేష్ పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువుల గర్భకోశ నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మండల పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, పశువైద్యాధికారులు డాక్టర్ మహిపాల్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి డాక్టర్



నాగేంద్ర, డాక్టర్ సందీప్ మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, నరేందర్ చిరంజీవి, , పశుగణన సహాయకులు ఎం రాహుల్, పి లోకేష్ రెడ్డి, గోపాల మిత్రులు జె బిక్షమయ్య, నాగయ్య, శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు 24 గంటలు అందుబాటులో గ్రామీణ వైద్యులు

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:**



ప్రజలకు 24 గంటలు గ్రామీణ వైద్యులు అందుబాటులో ఉంటూ చికిత్సలు అందజేస్తున్నామని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం అనుమల మండల వైద్యులు తెలిపారు. ఎన్ఎంసి, టీజీఎంసీ వారు జరిపిన దాడులకు నిరసనగా మంగళవారం హాలియాలో సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందాలంటే గ్రామీణ వైద్యుల అవసరం ఉందని గ్రామీణ వైద్యం కాపాడుకుందాం అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి దాడులు పునరుద్ధమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 60000 మంది గ్రామీణ వైద్యం తిరగబడతామని ఎన్ఎంసి టిజీఎంసీలను హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరాజు, కోశాధికారి బ్రహ్మాచారి, కృష్ణారెడ్డి, హుస్సేన్, రవికుమార్, కత్తి కోటిరెడ్డి, పాండు నాయక్, సైదులు, లింగారెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్, ద్రోణాచార్య, సైదులు, రవికుమార్ , దశరథ పాల్గొన్నారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు

**పెద్దవూర, సెప్టెంబర్ 23 ప్రభాతవా ర్త**
మండల కేంద్రంలో మంగళవారం ఉదయం నుండి రైతులు యూ రియా కోసం బారులు తీరారు ఉదయం రెండు లారీలు రాగా, మధ్యాహ్నం ఒకలారీ వచ్చిందని అధికారులు తెలిపారు. మొత్తం 1110 కట్టలు పంపిణీ చేశామని తెలిపారు. గత 20 రోజుల నుండి యూరియా పంపిణీ చేస్తున్నప్పటికీ రైతులకు సరిపోవడం లేదు. దీనితో రైతులు తెల్లవారుజాము నుండే రైతు సహకార సంఘం వద్దకు వచ్చి ఆధార్ పాస్ బుక్కులతో క్యూలో నిలబడుతున్నారు. ఈ సందర్భంగా ఏవో సందీప్ మాట్లాడుతూ రేపటినుండి పెద్దవూర, వెలమగూడెం, బసిరెడ్డిపల్లి, చింతపల్లి, సంగారం, గర్నెకుంట, తుంగతుర్తి గ్రామాల వారికి పెద్దవూరలో యూరియా ఇస్తామని మిగతా గ్రామాలకు గ్రామాలలో రైతు వేదికల్లో యూరియా పంపిణీ చేస్తామన్నారు ఈ విషయం రైతులందరూ గమనించాలని కోరారు.

## నల్గొండ జిల్లా బాలబాలికల కబడ్డీ జట్టు ఎంపిక

**హాలియా, ప్రభాత వార్త, సెప్టెంబర్ 23:**
35 అంతర్ జిల్లాల తెలంగాణ కబడ్డీ పోటీలకు వెళ్లే నల్గొండ జిల్లా బాల బాలికల కబడ్డీ జట్లను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు భూలోకరావు, జి. కర్తయలు మంగళవారం ఎంపిక చేశారు. బాలికలుగా విభాగంలో అస్మా ఆలీ నగర్, సాయి అబిజ్ఞ తిరుమలగిరి, సంతోషిని నల్లగొండ, దేవిశ్రీ కురుమేడు, చందన చింతపల్లి, లక్ష్మీ పెద్దమనగల్, వైష్ణవి నల్గొండ, అనూష్న హాలియా, అక్షర దేవరకొండ, అనిత పెద్దమనగల్, మోనిక చిలక పల్లి, వసంత యాదగిరి పల్లి, శ్రీ హనీ నకిరేకల్, మహతి హాలియాలు ఎంపిక కాగా వీరికి కోచ్ గా ఎండి అన్వర్ ఖాన్, మేనేజర్లుగా పరమేష్ వ్యవహరించనున్నట్లు తెలిపారు. బాల రవి భాగంలో పవన్ గువ్వలగుట్ట, నితిన్ డిండి, స్టాలిన్ దేవరకొండ, జోసఫ్ భీమపల్లి, శ్రీహరి అడవిదేవులపల్లి, అరుణ్ చర్లపల్లి, భానుప్రకాష్ హాజారి గూడెం, గణేష్ పీఏ పల్లి, ధనుష్ తిరుమలగిరి, ఆంజనేయులు హాలియా, శివ తడకమళ్ల, అనిల్ కురుమేడు, నిఖిల్ చెరకుపల్లి, అఖిల్ మణితేజా చల్మారెడ్డి గూడెంలు ఎంపిక కాగా వీరికి కోచ్ గా ఎల్లయ్య, మేనేజర్గా ఇద్దయ్య లు వ్యవహరించనున్నట్లు ఎంపికైన జట్లు ఈనెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముక్కల్లో జరిగే సబ్ జూనియర్ అంతర్ జిల్లాల పోటీలో పాల్గొన్నట్లు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు

**..హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:..**
హాలియా మున్సిపాలిటీలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా రెండో రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజా కార్యక్రమాలు చండీ హోమం గురించి అనంతరం బాల పూజ నిర్వహించారు.



## నిండుకుండలా నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద ప్రవాహం.

**నాగార్జునసాగర్... ప్రభాతవార్త సెప్టెంబర్ 23**
కృష్ణానది పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువనున్న జలాశయాలు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాజెక్టులన్ని నిండి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి శ్రీశైలం జలాశయం క్రస్ట్ గేట్లు మరియు కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ మొత్తం 3,42,506 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు వచ్చి చేరుతుండటంతో ఎన్ఎస్పి అధికారులు 26 క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. అందులో 12గేట్లను 5 అడుగులు 14 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2,93,262 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 586.50 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 302.9125 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,495 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వద్వారా 3549 క్యూసెక్కుల నీటిని, ఎస్.ఎల్.బి.సి ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 3,42,506 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## ముస్లింల సంక్షేమం కోసమే మైనార్టీ మహిళా యోజన

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:**
ముస్లింల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని సి నాగార్జునసాగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్ అన్నారు. మంగళవారం హాలియా మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పేరుతో ఒంటరి మహిళలు, వితంతువులు, విడా కు లు తీసుకున్న వారు అనాథ మహిళలకు రూ.50000 ఆర్థిక సహాయం అందించనుంది. రేవంతన్నా కా సహారా కింద ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన వర్గాలకు రూ. లక్ష గ్రాంట్ తో మోపెడ్స్ ఇవ్వనుంది. అర్హులు అక్టోబర్ 6 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. రెండు పథకాలనుముస్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రెండు స్కీములు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలి

చింతపల్లి,23సెప్టెంబర్,(ప్రభాతవార్త): ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని,వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ నాయకుతు తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తంచేసి,అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్ మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రంలోని బిసి కాలనీలో సర్వేనెంబర్ 88,89లోగల ప్రభుత్వ ప్లాట్లలో కొందరు అక్రమంగా ఇందిరమ్మ గృహ నిర్మాణాలు చేపట్టారని,వారికి అట్టి ప్లాట్లల్లో ఎటువంటి పట్టాలు లేవని,కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమంగా నిర్మాణాలు



చేపట్టాన్నారు.అంబేద్కర్ భవన్ పార్కింగ్, గుడి, బడి, కమ్యూనిటీ హాల్, కాలనీ రోడ్లు,కెజిబివి హాస్టల్‌కు వెళ్లే రహదారికోసం తీసిన ఖాళీ స్థలం అన్నింటినీ అక్రమంగా ఆక్రమించుకుని ఇందిరమ్మ గృహనిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు.దీనికి తోడు చింతపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ వారికి కరెంట్ మీటర్,అనుమతు ఇచ్చారని,అనుమతి లేని ప్లాట్లకు ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు మంజూరు చేశారన్నారు.పేద ప్రజలకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు,వ్యవసాయ భూములు,ఇండ్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు.బిసికాలనీలో అనుమతిలేకుండా నిర్మించిన గృహాలను తొలగించి,అనుమతి ఇచ్చినవారిపై చర్యలు తీసుకొని ,ప్రభుత్వ ప్లాట్లను కాపాడాలని ఎమ్మార్వోకు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల ధ్యయదయ్య, ముస్లిం మైనార్టీ మండల నాయకులు ఖలేద్,నల్ల శంకర్,ఎల్లంకి చంద్రుడు, ధనరాజ్,బాలమ్మ,వందనపు ఆంజనేయులు,పూరె పెద్దయ్య,ఆదిమళ్ల అశోక్,సిద్దె స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా మహాసభలను జయప్రదం చేయండి.....

కొండమల్లేపల్లి,23సెప్టెంబర్,(ప్రభాతవార్త): మహిళా హక్కుల సాధనకై ఉద్యమించే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) మహాసభలు హైద్రాబాద్‌లో జరుగనున్నట్లు రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ తెలిపారు.మంగళవారం సభల కరపత్రాన్ని ఆవిష్కరించి,ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సభలకు దేశవ్యాప్తంగా ప్రతినిధులు,మహిళా సమస్యలపై ఉద్యమించే నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు.మహిళా సంఘం ఏర్పడిన నాటినుంచి అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించిందని,మహిళలపై జరుగుతున్న అనేక ఎ ి ా ం న ా త ్ మ క ్ ఘటనలు,దాడులు,అత్యాచారాలు,తదితర ఘటనలపై ఐద్వా రాజీలేని పోరాటాలు నిర్వహించిందన్నారు.దేశవ్యాప్తంగా మహిళల హక్కుల సాధనకు కృషి చేస్తుందని,మహిళలు ఐక్యమై తమ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.ఐద్వా మహాసభలై ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.భవిష్యత్తులో సమస్యల పరిష్కారానికి ఉద్యమ పోరాటాలు నిర్వహించడానికి మహాసభలు హైద్రాబాద్ వేదికగా జరుగుతున్నాయని,సభలను జయప్రదం చేయడానికి అందరూ సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నిమ్మల పద్మ,ఉపాధ్యక్షురాలు సుల్తానా, మల్లేపల్లి మండల కార్యదర్శి సైదమ్మ, లక్ష్మి, జ్యోతి, నవనీత, లలిత,సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ లోకి భారీ వాహనాలు ప్రవేశిస్తే కఠిన చర్యలు :ఎస్సై



హుజూర్ నగర్ క్రైమ్ ,సెప్టెంబర్ 23 , (ప్రభాతవార్త) : హుజూర్ నగర్ పట్టణంలోకి భారీ వాహనాలు ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకొనున్నట్లు ఎస్సై బండి మోహన్ భారీ వాహనాల డ్రైవర్లను హెచ్చరించారు . మంగళవారం సాయంత్రం ఎటువంటి అనుమతి లేకుండా పట్టణంలోకి ప్రవేశించి వాహనదారులకు అంతరాయం కలిగిస్తున్న లారీలను ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ స్టేషన్ సమీపంలో నిలిపి వేశారు . లారీ డ్రైవర్లకు ఎస్సై పలు సూచనలు చేశారు. పట్టణంలోకి భారీ వాహనాలకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు మాత్రమే ప్రవేశఅనుమతి ఉన్నదని , అనుమతి లేని సమయంలో బైపాస్ రోడ్ లలో వెళ్లాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా భారీ వాహనాలు పట్టణం లోకి ప్రవేశిస్తే భారీగా చలనాలు విధిస్తామని ఎస్సై హెచ్చరించారు.

## పోషకాహార ప్రాముఖ్యతను తెలిపేందుకే పోషణమాస ఉత్సవాలు

చండూరు,23సెప్టెంబర్,(ప్రభాతవార్త): పోషకాహార ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలిపేందుకే పోషణమాస కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిడిపివో లావణ్య కుమారి తెలిపారు. మంగళవారం పోషణమాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ యాదమ్మ,అంగన్వాడీ టీచర్లు సునీత,కేదారి, జగదీశ్వరి, విజయనిర్మల, మునిషా, నవనీత, ఆయాలు సరస్వతి,సంధ్య,కృష్ణవేణి చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## భాస్కర్ ఫౌండేషన్ సాయం



మునుగోడు సెప్టెంబర్ 23 ప్రభాత వార్త మునుగోడు మండల కేంద్రం పరిధిలోని ఉకొండి గ్రామానికి చెందిన మేడి యాదగిరి ప్రమాదవశాత్తు చనిపోయాడని తెలుసుకొని నిలిజు భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగుదిండ్ల ఆశోక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక పరిస్థితి బాగాలేదు అని తెలుసుకొని వారికి 10000/ రూపాయలు ఆర్థిక సాయం చేస్తూ క్వింటాల్ బియ్యం కూడా ఇవ్వడం జరిగింది మునుగోడులో మృతురాలు మెట్టు మారమ్మ కుటుంబన్నీ పరామర్శించి 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది ఈ కుటుంబాలకు ఎల్లవేళలా అండదండగా మన ఫౌండేషన్ ఉంటుందని చెప్పి మన మునుగోడు నియోజకవర్గం లో ఎక్కడ పేదవానికి ఇబ్బంది జరిగిన అక్కడ ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఉంటుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్ కుమార్ పుల్కారం సైదులు దుబ్బ అనిల్ ఏర్పుల స్వామి బాలకృష్ణ నాతి లింగస్వామి అభి తదితరులు పాల్గొన్నారు

## బ్యూటి అండ్ వెల్‌నెస్‌పై శిక్షణ

నాంపల్లి,23సెప్టెంబర్,(ప్రభాతవార్త): మండలంలోని పెద్దాపురం మోడల్ స్కూల్‌లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు మంగళవారం నాంపల్లిలో బ్యూటీ అండ్ వెల్‌నెస్ ఇంటర్న్‌షిప్‌పై ట్రైనర్ ముంతాజ్ బేగం శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జి.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా ఉపాధి శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని ,భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సులభంగా పొందేలా చేయడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. శిక్షణ అందిస్తున్న నేహా బ్యూటీపార్లర్ ముంతాజ్‌బేగంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ షాకీరాబేగం పర్యవేక్షణలో జరుగుతుందని,ఈశిక్షణ కార్యక్రమ పదిరోజులపాటు ఉంటుందని తెలిపారు.



# మునుగోడు వార్త

## శ్రీశైలం కుటుంబాన్ని పరామర్శించిన డిసిసిబి చైర్మన్



మునుగోడు సెప్టెంబర్ 23 ప్రభాత వార్త మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన యువ రైతు దాసరి శ్రీశైలం ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషాదకర ఘటన పట్ల ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి బ్యాంకు చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీశైలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.అలాగే శ్రీశైలం పిల్లల చదువుకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు.డిసిసిబి బ్యాంకు ద్వారా తీసుకున్న వ్యవసాయ రుణంలో తగ్గింపు సౌకర్యం కల్పించే దిశగా తన వంతు సహాయం చేస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, మక్కెన అప్పారావు, సింగిల్ విండో డైరెక్టర్ మదనోని యాదయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాం యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిడిమెట్ల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం

మునుగోడు సెప్టెంబరు 23 ప్రభాత వార్తలు



పోషణ మాసం లో భాగంగా మండలంలోని చీకటిమామిడి -1 అంగన్వాడీ సెంటర్ లో మంగళవారం గర్భిణీ, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులతో ఏసిడిపిఓ వెంకటమ్మ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం తయారీలో పురుషుల భాగస్వామ్యాన్ని పెంచే ఉద్దేశంతో వారికి అవగాహన కల్పించారు.తల్లులు బంక మట్టి, తాటాకులు, కాగితాలతో స్వదేశీ బొమ్మలు తయారు చేసి సృజనాత్మకతను ప్రదర్శించారు.ప్రీ స్కూల్ మెటీరియల్ ఉపయోగంపై తల్లులకు వివరమైన అవగాహన చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీమతి శివేష,అంగన్వాడీ టీచర్ విజయ,ఆయా ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసగిస్తుంది

మునుగోడు సెప్టెంబర్ 23 ప్రభాత వార్త తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మరోసారి మోసగించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని,ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా పింఛన్లు పెంచుతామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఆచరణలో లేకపోవడం దారుణమని తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండు యాదయ్య ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఎలాగైనా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు వారి అనుచరులను గెలిపించుకోవడం కోసం ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అందుకనే పింఛన్లు 4000 పెంచుతామని బూటకం ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు. అటు రైతులను ఇటు ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం పట్ల ప్రజలు గ్రామాలలో ఆగ్రహంతో ఉన్నారని స్పష్టం చేశారు. ఎన్ని బూటకం ప్రచారాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని హెచ్చరించారు. ప్రజలు చాలా తెలివైన వారిని నిరంతరం ప్రజల్లో ఉండే నాయకులనే గెలిపిస్తారని అన్నారు. దళిత సంక్షేమ ఆధ్వర్యంలో త్వరలోనే గ్రామ గ్రామాన పర్యటించి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరుగుబాటుకు ప్రజల్ని చైతన్య పరుస్తానని తెలిపారు. తాను మాత్రం నిరంతరం ప్రజల్లోనే ఉంటూ ప్రజల అభివృద్ధి కోసమే తన ఉద్యమం చేస్తానని స్పష్టం చేశారు.. నా ప్రాణం ఉన్నంతవరకు ప్రజలను మోసగిస్తే ఏ ప్రభుత్వం పైన ఉద్యమానికి సిద్ధమేనని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలను మానుకొని ఎన్నికల సమయం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు

# యూరియా కోసం తప్పని తిప్పలు.. క్యూలైన్లుగా చెప్పులు...

**కట్టంగూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త,**



రైతులను యూరియా కొరత వేధిస్తూనే ఉంది. డిమాండ్‌కు తగిన యూరియా సకాలంలో రాక పోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడు తున్నారు. నాట్లు వేసిన, పత్తి మొక్కలకు కాయలు పడే సమయంలో యూరియా సకాలంలో తప్పనిసరిగా వేయాలి. ఈ క్రమంలో రైతులు యూరియా కోసం వ్యవసాయ శాఖ కార్యాలయాలు, సొసైటి కార్యాయాలు, ఎరువుల దుకాణాల చుట్టూ తిరగ్సాలిన పరిస్థితి దాపురించింది. మంగళ వారం కట్టంగూరు మండల కేంద్రం లో రైతు వేదికల వద్ద అర్ధరాత్రి నుండే వివిధ గ్రామాల నుంచి వచ్చిన వందలాదిమంది రైతులు పడిగాపులు కాస్తున్నారు. నిలబడలేని స్థితిలో రైతులు చెప్పులు పెట్టి క్యూలైన్ కట్టారు. రైతు వేదిక తీసే సమయంలో రైతుల ఒకసారిగా నెట్టి వెసుకున్నారు. దీంతో పోలీస్ సిబ్బంది వచ్చి రైతులకు సర్ది చెప్పి. యధావిధిగా లైన్లు కొన సాగించారు. ఈరోజు రెండు లారీలు 888 బస్తాల యూరియా వచ్చింది. యూరియా కోసం రైతు వేదిక వద్దకు ఎక్కువ సంఖ్యలో వచ్చారు. దీంతో అగ్రికల్చర్ అధికారులు,పోలీసు సహకారంతో ఒక రైతుకు రెండు బస్తాల చొప్పున యూరియాను పంపిణీ చేసి ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైనా ప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియాను సకాలంలో సరఫరా చేయాలని పలువు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# సమయపాలన పాటించని చెరుకుపల్లి పల్లె దావఖాన సిబ్బంది

**12 గంటలైనా తెరుచుకొని భీమారం పల్లె దవాఖాన సిబ్బంది**





**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 23** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలో పల్లె దవాఖాన సిబ్బంది ఉదయం 12 గంటలైనా సిబ్బంది రాకపోవడంతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. గత నాలుగు రోజుల నుండి వర్షాలు రావడంతో పిల్లలకు పెద్దలకు విష జ్వరాలు వస్తున్నాయి. డాక్టర్లతో చూయించుకుందామని పేషెంట్లు వస్తే తాళాలు వేసి ఉన్నాయి. ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారు తెలియని పరిస్థితి వారిది భీమారం పల్లె దవఖాన సిబ్బంది. వీరు కూడా ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో ఎవరికి తెలియని పరిస్థితి.పల్లె దావకాన సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్ల కోసం ఎదురు చూస్తూ ఉంటే ప్రాణాలు పోయే పరిస్థితిలో ఉన్నాయని ప్రజలు సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి పోతున్నారు.గత ఆరు నెలల క్రితం కూడా ఇదే విధంగా వ్యవహరిస్తూ ఉంటే సిబ్బంది పై అధికారులు, చెప్పిన కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. భీమారం పల్లె దావకాన సిబ్బంది చెరుకుపల్లి పల్లె దవఖాన సిబ్బంది వారు 9:00 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సమయపాలన పాటించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీరిపై తగు చర్యలు తీసుకోవాలని చెరుకుపల్లి. భీమారం. గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 23** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్ మాట్లాడుతూ...బతుకమ్మ ప్రత్యేకతలు, తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, మహిళా శక్తి కి ప్రతీకగా ఉన్న విషయాన్ని విశదీకరించారు.తెలంగాణ ఆడపడుచులు దేవతా స్వరూపిణులుగా భావించి కుటుంబ శ్రేయస్సు, సుఖశాంతి, ఆయురారోగ్యాలు కోరుకుంటూ ఈ వేడుకను నిర్వహిస్తారని వారన్నారు.బతుకమ్మ పూల పండుగ మాత్రమే కాకుండా, తెలంగాణ జాతి సాంస్కృతిక గుర్తింపుగా నిలిచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణవారు ఏకమై తమ మట్టిమనసు చూపించే వేళగా ఈ పండుగ నిలుస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణు, నల్గొండ విభాగ్ ప్రముఖ్ ప్రమోద్ , రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఛత్రపతి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏబీవీపీ అధ్యక్షుడు హనుమాన్, కార్యదర్శి మోహన్, ప్రత్యూష, వెంకటేష్, విజయ్, సాయి, మోనేష్, రాజేష్ పాల్గొన్నారు.

# పెద్ద చెరువు అలుగు పోసేను ...

**రైతులలో ఆనందం వెల్లి విరిసేను**




**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 23** నార్కెట్పల్లి మండలంలోని ఎడవల్లి, లింగోటం,నార్కెట్పల్లి గ్రామ ప్రజల చిరకాల కల నెరవేరింది. నార్కెట్పల్లి గ్రామంలోని పెద్ద చెరువు పూర్తిగా నిండితేనే మండలంలోని ఎడవల్లి గ్రామానికి, అదేవిధంగా అక్కెనపల్లి వారి లింగోటం గ్రామాలలోని చెరువులలోకి నీరు వచ్చే అవకాశం ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా మండల ప్రజలు చెరువు ఎప్పుడు నిండుతుందా అని ఎదురుచూస్తూ ఉండేవారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతవాసి అయినటువంటి ప్రజానాయకుడు రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చొరవతో ఫ్లోరిన్ సమస్యతో బాధపడుతూ ఉన్నటువంటి ప్రజలకు, సాగునీరందక ఇబ్బందులు పడుతున్నటువంటి రైతులకు కృష్ణా జలాలను అందించాలనే సంకల్పంతో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను పునః ప్రారంభింపజేశారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు ముఖ్యంగా ఎడవల్లి, లింగోటం గ్రామాల ప్రజలకు ఆ నీరు అందాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో పట్టణ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పూనుకొని కొన్ని సొంత నిధులతో కూడా కాలువలను ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చెరువు వద్దకు భారీగా నీరు చేరింది. దీంతో ప్రజలు కృష్ణమ్మకు హారతులు ఇచ్చి స్వాగతించారు. నార్కట్పల్లి ప్రజలు ఎడవల్లి ప్రజలు కృష్ణమ్మ కు శాంతి చేసి ఆనందాలను వెళ్ళిబుచ్చారు. ఈరోజు తమ ఈ ఆనందానికి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి,స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం, మండల పట్టణ నాయకుల కృషితోనే సాధ్యమైందని వీరందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.

# గాయత్రీదేవిగా అమ్మవారు దర్శనం

**కట్టంగూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త,**



ఆరోగ్యం, విజయం ప్రసాదించే అనంత శక్తి స్వరూపిణి 'గాయత్రీదేవి' అని, గాయత్రి మంత్రం జపిస్తే సమస్త దేవతలను ప్రార్థించినట్లే అని రుగ్వేదం చెబుతోందని శ్రీ ఉమా నాగలింగేశ్వర శివాలయం ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మ పేర్కొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అమ్మవారు గాయత్రీ దేవిగా దర్శనం ఇస్తారన్నారు. అనంత శక్తి స్వరూపిణి గాయత్రీ దేవి అని ప్రాతఃకాలంలో గాయత్రిగా, మధ్యాహ్న వేళ సావిత్రిగా, సంధ్య వేళ సరస్వతిగా అమ్మవారు పూజలందుకుంటుందన్నారు. గాయత్రీదేవి ముఖంలో అగ్ని, శిరస్సులో బ్రహ్మ, హృదయంలో విష్ణువు, శిఖపై రుద్రుడు కొలువై ఉంటారని పురాణాలు చెబుతున్నారన్నారు. గాయత్రి దేవిని పూజిస్తే బుద్ధి, తేజస్సు పెరుగుతుందని పూజారి శివప్రసాద్ శర్మ తెలిపారు. ఉమా నాగలింగేశ్వర శివాలయం వద్ద జరిగిన పూజల్లో ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మతోపాటు ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా కట్టంగూరు మండలకేంద్రంలోని శ్రీలక్షీ ృనారాయణ స్వామి దేవస్థానం, శ్రీసాయిమణికంఠ దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాల వద్ద వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ పూజారులు శ్రీ రామడుగు శ్రీనివాస్ శర్మ, కొటారు సత్యనారాయణ శర్మ, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.






# మహాసభలను విజయవంతం చేయాలి

**చిట్యాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



జనవరి 25నుండి 28 వ తేదీ వరకు జరిపే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభల ను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఇందిరా నగర్ కాలనీలో మంగళవారం సంఘం జిల్లా, మండల నాయకులతో కలిసి ఆమె మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. మహాసభల కరపత్రాలు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, ఇంటి ఇంటికి తీసుకు వెళ్ళి వాటి ప్రాముఖ్యతను వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు చెన్నోజు నాగమణి, పన్నాల శశికళ, మేడి సరిత, లావణ్య, మమత, కల్పన, అనిత పాల్గొన్నారు.

# గీత కార్మిక సహకార సంఘాలకు ఐదు ఎకరాల భూమిని కేటాయించాలి

**చిట్యాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**




గ్రీత పారిశ్రామిక సహకార సంఘాల కు ప్రభుత్వ జీవో 560 ప్రకారం ప్రతి సొసైటీ కి ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కెటాయించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చొగోని సీతారాములు డిమాండ్ చేశారు. స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన గీత కార్మిక సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నీరా, తాటి ఉత్పత్తుల పరిశ్రమ నల్లగొండ జిల్లా లో ఏర్పాటు చేసి,కల్లు గీత కార్మికుల ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రతి గీత కార్మికుడికి ద్విచక్ర వాహనం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. మామిడి హన్మంతు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుళ్ళ అచ్చాలు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, జి.యం.పి.యస్.జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, సంఘం మండల నాయకులు గునుగుంట్ల క్రిష్ణయ్య, బూరుగు శ్రీను, ఊడుగు సత్తయ్య, తదితరులు ఉన్నారు. అనంతరం ఇరువై మంది తో నూతన మండల కమిటీని ఎంపిక చేశారు.

# గాయత్రీ మాతగా అమ్మవారి దర్శనం

**చిట్యాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక కనకదుర్గ దేవాలయంలో గాయత్రీమాతగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండే భక్తులు మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమ పూజలు నిర్వహించారు. తహసీల్దార్ కృష్ణ నాయక్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహా అర్చకులు దుర్గేష్ శర్మ, గోవిందు శర్మ, శుభం, సూరజ్, భక్తులు రేగొండ వేణుమాధవ్, వల్లాల చంద్రయ్య, తడక కృష్ణ, కుమ్మరి దేవి తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ నియోజకవర్గ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం

ముఖ్యఅతిథిగా హాజరైన రోడ్లు, భవనాలు !! సినిమాటోగ్రఫీ శాఖ

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మీరే నా లీడర్లు.. మీరే నా క్యాడర్.. మీరే నా బలం, బలగం..!





**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణంలోని ఆర్జాలబావిలోని ఎం.ఎస్. ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా రోడ్లు, భవనాలు !! సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండ గడ్డ అంటేనే కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని, కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలమని,మీరే నా లీడర్లు..మీరే నా క్యాడర్..మీరే నా బలం, బలగం అన్నారు.ఏ సమయంలోనైనా తోడుగా నా వెన్నంటే ఉంటూ 30 ఏళ్లుగా నన్ను అక్కున చేరుకున్నారని, ఏమిచ్చినా మీ ఋణం తీర్చలేనిదని అన్నారు.అభివృద్ధిలో నల్గొండ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతానని,ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత మీదేనని, గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తానని, విద్యా, వైద్యంలో ఇంకా మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. రోడ్లు, కాలువలు, కాలేజీలు, హాస్పిటల్స్, ప్రాజెక్టులు ఏది చూసినా నల్లగొండ మోడల్ అనేలా చేస్తానని మాటిస్తున్నానని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా 100 శాతం కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయిందని, అది మునిగిపోయే నావా అని, నేను ఎప్పుడో చెప్పానని అన్నారు.ఈ జిల్లాలో ఓ లిల్లీపుట్ ఉన్నాడని, ఎప్పుడూ గెలిచిన రెండు వేల లోపు మెజార్టీనే..ఇక మళ్ళీ గెలవడన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అన్నారు.

# "తెలంగాణ ఇంటి పార్టీ" కి షోకాజ్ నోటీసులు జారీ

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ కలెక్టరేట్ సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ఆర్టికల్324, ప్రజా ప్రతినిధ్య చట్టం 1951, సెక్షన్ 29ఏ ప్రకారం వార్షిక ఆడిట్ అకౌంట్స్ మరియు ఎన్నికల ఖర్చుల లెక్కలను సకాలంలో సమర్పించ నందుకు గాను "తెలంగాణ ఇంటి పార్టీ"ని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి ఎందుకు తొలగించకూడదో తెలియజేయాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 324 మరియు ప్రజా ప్రాతినిధ్య చట్టం1951 సెక్షన్ 29 ఏ ప్రకారం ఎప్పటికప్పుడు పార్టీకి సంబంధించిన వార్షిక ఆడిట్ అకౌంట్స్ తోపాటు, ఆయా ఎన్నికల సందర్భంగా ఖర్చు చేసిన ఎన్నికల వ్యయాన్ని ఎన్నికల కమిషన్ కు ఎప్పటికప్పుడు సమర్పించాల్సి ఉంటుందని, అయితే "తెలంగాణ ఇంటి పార్టీ" 2021 22, 202223, 2023 24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి వార్షిక ఆడిట్ అకౌంట్స్ ను నిర్దేశించిన సమయంలో సమర్పించలేదని, అలాగే అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికల వ్యయానికి సంబంధించిన రిపోర్టులను కూడా నిర్దేశించిన సమయంలో సమర్పించలేదని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ భారత రాజ్యాంగంలోని 324 ఆర్టికల్ అలాగే ప్రజా ప్రతినిధ్య చట్టం 1951, సెక్షన్ 29 ఏ ప్రకారం "తెలంగాణ ఇంటి పార్టీ" ని రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల జాబితా నుండి ఎందుకు తొలగించకూడదో పూర్తి ఆధారాలతో రాతపూర్వకంగా అఫిడవిట్ తో సహా, పార్టీ అధ్యక్షులు, లేద జనరల్ సెక్రెటరీ ఎవరో ఒకరు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఈనెల 29 లోగా సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. ఇదే అంశంపై అక్టోబర్ 8 న తెలంగాణ ఇంటి పార్టీ తన వాదనలు వినిపించేందుకు గాను ఒక అవకాశం ఇవ్వడం జరిగిందని, అట్టి హియరింగ్ కు పార్టీ అధ్యక్షుడు, లేదా జనరల్ సెక్రెటరీ, లేదా పార్టీకి సంబం ధించిన పెద్ద తప్పనిసరిగా హాజరుకావాలని, ఒకవేళ షోకాజ్ నోటీస్ కు ఎలాంటి ప్రత్యుత్తరం ఇవ్వకపోయినా, హియరింగ్ కు ఎవరు హాజరు కాకపోయినా పార్టీ నుండి చెప్పుకోవాల్సిన చెప్పుకోవాల్సింది ఏమీ లేదని కమిషన్ భావించవలసి వస్తుందని, షోకాజ్ నోటీసులో పేర్కొన్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

## నేడు రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**నల్లగొండ, ప్రభాతవార్త సెప్టెంబరు 23 :**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ సంబురాలను రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 25న సాయంత్రం 4 గంటలకు నలగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల గ్రౌండ్లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలలో మహిళలంతా కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ పూజ, బతుకమ్మ ఆటపాట, కోలాటం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉత్తమ బతుకమ్మ లకు బహుమతులను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొట్టం మధుసూదన్ రెడ్డి,గుజ్జ జగన్ మోహన్ రెడ్డి, అలుగుబెల్లి రామిరెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, గాదె సైదిరెడ్డి,కోట్ల అశోక్ రెడ్డి, కంచర్ల కుంట్ల వెంకట్ రెడ్డి, అలుగుబెల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్తి కవి బైరెడ్డి కృష్ణారెడ్డికి కీర్తి పురస్కారం ప్రధానం

**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణానికి చెందిన ప్రముఖ కవి బైరెడ్డి కృష్ణారెడ్డికి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందజేశారు. మంగళవారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవలు అందించినందుకు గాను వచన కవిత్వం విభాగంలో తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానంద రావు చేతుల మీదుగా కీర్తి పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా బైరెడ్డి కృష్ణారెడ్డిని నల్లగొండకు చెందిన సాహితీవేత్తలు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, మేరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ పగడాల నాగేందర్, మునాసు వెంకట్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, కనకటి రామకృష్ణ, శీలం భద్రయ్య తదితరులు అభినందించారు.






## ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ

జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్



**తిప్పర్తి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పలు ఫర్టిలైజర్స్ షాపులలో ఆకస్మికతనికి చేసి రికార్డులను పరిశీలించారు. స్టాకు పుస్తకం పంపిణీ పుస్తకాలను పరిశీలించారు భౌతిక స్టాకు వివరాలను పిబిఎస్ యంత్రంతో నమోదు చేయాలని వారు ఆదేశించారు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు యూరియా ఎరువులు అందించాలని ఏమైనా లోపాలు కనిపిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు ఎట్టి పరిస్థితులలో రైతులకు అధిక ధరలు అమ్మకూడదని అమ్మిన ప్రతి ఎరువుల బస్తాకు రషీద్ ఇవ్వాలని తెలిపారు ఎరువులు తీసుకునే రైతులు దగ్గర పాసుబుక్ తో పాటు ఆధార్ కార్డు నెంబర్ నమోదు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజ్. ఏఈఓ సంతోషి తదితరులు పాల్గొన్నారు

## సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి:

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

ఐపీఎస్ హోమ్ గార్డ్స్, స్పెషల్ పార్టీ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్ !!

రెయిన్ కోట్స్, జంగిల్ ప్యాచ్,కిట్ బ్యాగ్స్ అందజేత !



**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా జిల్లాలో పని చేస్తున్న హోమ్ గార్డులు, స్పెషల్ పార్టీ సిబ్బందికి వర్షాకాలం, చలికాలల దృష్ట్యా విధినిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ఉలెన్ జాకెట్స్ !! రెయిన్ కోట్స్, కిట్ బ్యాగ్స్, జంగిల్ ప్యాచ్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సిబ్బందికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో భాగమై విధినిర్వహణలో క్రమశిక్షణగా విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్స్ సిబ్బందికి ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, హోమ్ గార్డ్ ఆర్.ఐ శ్రీను, అడ్మిన్ ఆర్.ఐ సంతోష్, ఆర్.ఎస్సై లు కళ్యాణ్ రాజ్, రాజీవ్, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు హోమ్ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్ల విస్తరణ పూర్తిచేసి ప్రమాదాలను నివారించడమే లక్ష్యం

### భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:*



భువనగిరి పట్టణం జగ్దేవ్ పూర్ రోడ్డు విస్తరణ పనులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, మున్సిపల్ కమీషనర్ రామలింగం, మున్సిపల్ డిఈ, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్దేవ్ పూర్ చౌరస్తా నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు రోడ్డు విస్తరణ పూర్తి చేసి ప్రమాదాలను నివారించడమే ప్రధమ లక్ష ్యమని అన్నారు. భారీ వర్షాలతో రోడ్లు గుంతల మయంగా మారి వాహనదారుల ఇబ్బందులను గుర్తించి గత వారం రోజుల క్రితం అధికారులు, భువనగిరి పుర ప్రముకులు, అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి దీనిపై ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని దానిలో భాగంగారోడ్డు వెంబడి ఆక్రమించి ఉన్న షాప్ లు తొలగించి రోడ్డు విస్తరణ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా ట్రాఫిక్ జాంతో ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో రోడ్డు విస్తరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రోడ్డుకు ఇరువైపులా అధునాతనంగా డ్రెయిన్, గ్రిల్స్, ఫుట్ పాత్ నిర్మిస్తామని అన్నారు.

## జి ఓ నం 12 ను సవరించాలని కలెక్టరేట్ ముందు ధర్నా

### అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:*



భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములకు సంబంధించి ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం,భవన నిర్మాణ కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగే సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులపై కన్నేసిన ప్రభుత్వం కాజేయాలని చూస్తుందని అందుకోసం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టిందనీ విమర్శించారు. కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం,సహజ మరణం,శాశ్విత,పాక్షి క అంగవైకల్యం లాంటి స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ జీవో నెంబర్ 12 ను తీసుకువచ్చిందని దాన్ని వెంటనే సవరించి ప్రభుత్వమే కార్మిక శాఖ కార్యాలయం ద్వారా సక్రమంగా అమలు అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. జి ఓ 12 ద్వారా 346 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని విమర్శించారు. ఇప్పటికే సి ఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 456 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 12 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె శ్రీను, కొంగరి మారయ్య, వంగాల మారయ్య, కలకుంట్ల శివ కుమార్,జిల్లా సహాయ కార్యదర్శులు కూరెళ్ళ నరసింహ,తూటి వెంకటేష్, చుక్క రామచంద్ర, ఈర్ల మైసయ్య,జిల్లా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఆరు సంవత్సరాల్లోపు పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :*



ఆరు సంవత్సరాల్లోపు పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని ఐసిడిఎస్ సిడిపిఓ శైలజ అన్నారు. పోషణమాసంలో భాగంగా మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు సంవత్సరాల్లోపు పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని, అంగన్‌వాడీకి వచ్చిన పిల్లలు తెలివితేటలతో చురుకుగా ఉంటారన్నారు. చిన్నారులకు పోషణతో కూడిన ఆహారాన్ని అందించాలని పోషణ లోపం లేకుండా చూడాలన్నారు. మహిళా శిశు సంక్షేమానికి సెర్ప్!!, విద్యతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో స్నేహ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం మహిళలచేత పోషణ ప్రతిజ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ యామిని, ఏపిఎం మీనా, సూపర్వైజర్ కరుణ, డిపిఎం ప్రభాకర్, మహిళా సమాఖ్య అద్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:*





పురపాలక కేంద్రంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంటి ,జనరల్, స్త్రీల సంబంధించిన వ్యాధులకు ప్రత్యేక వైద్యనిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిప్యూటీ డిఎంహెచ్ ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా ప్రత్యేక వైద్యాన్ని ఆయా వ్యాధులకు సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణుల తో నిర్వహించాలని ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలతో పాటు మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీవాణి, ప్రత్యేక వైద్య అధికారులు డాక్టర్ శిల్ప ,డాక్టర్ నీతు, డాక్టర్ ఎతిరాజ వల్లి ,కంటి వైద్య నిపుణులు డాక్టర్ అశ్రుత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నరసింహారెడ్డి, పోతారెడ్డి, సూపర్వైజర్ల శ్రీనివాస్ ,అరుంధతి, శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.




## భువనగిరి నియోజకవర్గ టిపిసిసి కోకోఆర్డినేటర్ గుత్తి బాలశంకర్

*భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:*



భువనగిరి నియోజకవర్గ అసెంబ్లీ టీపీసీసీ సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ గా గుత్తి బాల శంకర్ ను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ మొన్న సతీష్ నియమించడం జరిగింది, తన నియమించడానికి సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ కు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## బీఆర్ఎస్ కార్యకర్తకు బొక్క జైపాల్ రెడ్డి ఆర్థిక సహాయం



*బీబీనగర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త*

:మండల పరిధిలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకులు బండారి మల్లికార్జున్ అనారోగ్య కారణంగా చికిత్స కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి సహకారంతో 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గొరుకంటి బాలచందర్, బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బెజవాడ సతీష్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ నరేందర్ నాయక్, మండల నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యూత్ వింగ్ నాయకులు జక్కి నరసింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్లను పోగొట్టుకున్నా వెతికి పట్టే పరిజ్ఞానం పోలీసుల వద్ద ఉంది

*రామన్నపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త*

పలు కారణాల చేత తమ ఫోన్ లను పోగొట్టుకున్న వారికి నూతన సాంకేతిక పరిజ్ఞానం (సిఈఐఆర్)తో పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో రామన్నపేట పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని స్థానిక సీ.ఐ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మండల కేంద్రానికి చెందిన సాల్వేరు అశోక్ అనే వ్యక్తి బస్సులో ప్రయాణిస్తుండగా ఫోను పోగొట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి, ఆయన తమ ఫోన్ పోయిందని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన రామన్నపేట పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ (సీఈఐఆర్) అప్లికేషన్ ఉపయోగించి పోయిన సెల్ఫోను వెతికి పట్టుకున్నారు. ఈ క్రమంలో బాధితుడైన సాల్వేరు అశోక్ ను మంగళవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఫోన్ ను స్వయంగా సి.ఐ వెంకటేశ్వర్లు అందజేశారు. ఫోన్ రికవరీ చేయడంలో బాధ్యతగా వ్యవహరించిన పోలీస్ సిబ్బంది అయిన టి.ప్రవీన్ కుమార్, వై.ప్రశాంత్ లను సి.ఐ అభినందించారు.

## పౌష్టికాహార విలువలపై అవగాహన

*మిర్యాలగూడ.సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త*

మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ మమత ఆధ్వర్యంలో ఇస్లాంపురం సెక్టార్ లోని ఈదులగూడెం అంగన్వాడీ కేంద్రంలో షెడ్యూల్ లో భాగంగా మంగళవారం స్థానిక ఉత్పత్తులు, బొమ్మలు, పౌష్టిక ఆహార పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు.వంటలు స్వయంగా తయారు చేయడం ప్రోత్సహించడానికి సమావేశం నిర్వహించి అంగన్వాడి కేంద్రంలోని బొమ్మల ప్రదర్శన చేసి బొమ్మలతో పిల్లలకు ఆట, పాట, కథలు చెప్తూ పిల్లల మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధమైన బోధన గురించి వివరించారు. తదుపరి పురుషులతో వంటల పోటీ నిర్వహించారు. చిరుధాన్యాలను ప్రదర్శించి లబ్ధిదారులకు పోషకాహార ప్రాముఖ్యత గురించి



వివరించారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు, తల్లిదండ్రులు, సంరక్షకులతో పోషకాహార ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె.నాగమణి, అంగన్వాడీ టీచర్స్ లలితమ్మ, పార్వతి, రామానుజమ్మ, రజిత, లక్ష్మీ ప్ర, పార్వతమ్మ, లక్ష్మి ప్ర,ఆశ వర్కర్లు, కిషోర బాలికలులబ్ధిదారులు పెద్దలు పాల్గొన్నారు.




## పెండింగ్ వేతనాలు ఇప్పించి మమ్మల్ని ఆదుకోండి

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త:*

నిరుద్యోగ సమస్యను అధిగమించి స్వయం ఉపాధి కొరకు వాహనాలను కొనుక్కొని అద్దె ప్రాతిపదికల ప్రభుత్వ కార్యాలయాలకు నడుపుతున్న తమ వాహనాల పెండింగ్ వేతనాలను వెంటనే ఇప్పించాలంటూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కు డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కుంచం శ్రీనివాస్, కోటిముత్యం, శంకర్, ఎస్.కె నజీర్ తదితరులు మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుచుకుంటూ కుటుంబాల్ని పోషించుకున్న తమకు గత ఏడు నెలలుగా అద్దె బాపతు వేతన బిల్లులు అందకపోవటంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. అదే విధంగా 2017లో అప్పటి ఇంధన రేట్లు కనుగుణంగా నెలకు 33 వేల రూపాయల అద్దె ప్రాతిపదికన చేసుకున్న ఒప్పందాన్ని పున:పరిశీలించి ప్రస్తుతం ఇంధన రేట్లక నుగుణంగా నిర్వాహణ ఖర్చుల ప్రకారం నెలవారి వాహన అద్దెను పెంచాలన్నారు. వారి వెంట సంఘ నాయకులు శ్రీశైలం, సత్తార్, రామకృష్ణ, వెంకటయ్య, శ్రీకాంత్ తదితరులున్నారు.

# విశ్వశాంతి స్థాపనలో బ్రహ్మకుమారీల పాత్ర మరువలేనిది

రాజయోగి బికె. సూరజ్కుమార్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త*



విశ్వశాంతి స్థాపనలో బ్రహ్మకుమారీల పాత్ర మరువలేనిదని రాజయోగి బికె.సూరజ్కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఏఆర్సీ ఫంక్షన్ హాల్ లో జరిగిన సర్వోత్తమ తీవ్ర పురుషార్థ యోగ సాధన, ఆధ్యాత్మిక కార్యక్రమానికి రాజయోగిని గీతా బహెన్తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బ్రహ్మకుమారీలు స్వచ్ఛందంగా సమాజ సేవ చేస్తున్నారని, ప్రపంచ వ్యాప్తంగా 140దేశాల్లో బ్రహ్మకుమారీ సంస్థలు రాజస్థాన్లోని మౌంట్అబూ కేంద్రంగా పనిచేస్తున్నాయన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏ విపత్తులు వచ్చినా బ్రహ్మకుమారీలు మేమున్నామంటూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా బ్రహ్మకుమారీలు యోగా, ధ్యాన సాధన నిత్యం చేయడం వల్ల మనిషిలో ఉత్తేజం పెరగడమేకాకుండా అనేక వ్యాధులు దూరమవుతాయన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలో బ్రహ్మకుమారీలు ధరించే తెలుపు దుస్తులు లాగానే వారి మనస్సు కూడా శాంత స్వభావంగా ఉంటారని వీరు ఎవరూ ఆపదలో ఉన్నా ఆదుకునే ఉదార స్వభావులని కొనియాడారు. విశ్వశాంతి కోసం బ్రహ్మకుమారీలు నిత్యం పరితపిస్తున్నారని అన్నారు. మూడు రోజులుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బ్రహ్మకుమారీలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్రహ్మకుమారీస్ ప్రధాన సేవా కేంద్రం ఇన్చార్జి రాజయోగిని, బ్రహ్మకుమారిలు శకుంతల, ధనలక్ష్మీ ప్ర, హేమా, కె.రంగన్న, జెయిని ప్రకాశ్రావు, జెయిని మురళి, కర్నాటి రమేష్, గుడిపాటి శ్రీనివాస్, రంగా రంజిత్, సింగిరికొండ వేణునాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త*



జనవరి 25 నుంచి 28 వరకు హైదరాబాద్లో జరిగే ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి ప్ర పేర్కొన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు విద్యా, వైద్యం, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం తేవాలని కోరారు. మహిళలపై జరుగుతున్న హింస దాడులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు చిన్న గోని సైదమ్మ ఐద్వా నాయకు రాలు ఉమా నాగమణి లక్ష్మీ ప్ర రాధా అంజమ్మ ఎల్లమ్మ వీరమ్మ భవాని అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

## యూరియా వచ్చింది 444 బస్తాలుక్యూ లైన్ లో 4వేల మంది రైతులు

*ఆత్మకూరు ఎస్, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త.*



ఆత్మకూరు ఎస్ మండల పరిధిలోని నెమికల్ మన గ్రోమోర్ కేంద్రానికి సోమవారం రాత్రి 444 బస్తాల యూరియా వస్తే మంగళ వారం ఉదయం నుండే 4000 మంది రైతులు క్యూ లైన్ కట్టారు. క్యూ లైన్ లో ఉన్న వారికి కాకుండా ఇతరుల కు టోకెన్ లు ఇచ్చారంటూ సూర్యాపేట దంతాలపెల్లి రహదారి పై ధర్నా చేశారు పోలీసులు, వ్యవసాయ అధికారుల పహారా లో యూరియా పంపిణీ చేశారు .

## భువనగిరి నియోజకవర్గ టిపిసిసి కోకోఆర్డినేటర్ గుత్తి బాలశంకర్


*భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త:*



భువనగిరి నియోజకవర్గ అసెంబ్లీ టీపీసీసీ సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ గా గుత్తి బాల శంకర్ ను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ మొన్న సతీష్ నియమించడం జరిగింది, తన నియమించడానికి సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ కు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్య శ్రీ హోమములు

*మేళ్లచెరువు సెప్టెంబర్ (ప్రభాతవార్త.*



స్థానిక దుర్గాదేవి ఆలయంలో మంగళవారం అమ్మ వారు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా శత్రు సంహారక సుబ్రహ్మణ్య హోమములు అభిషేకములు సౌభాగ్య కుంకుమ అర్చనలు మంగళ హారతులు అన్నప్రసాద వితరణ ఉత్సాహభరితంగా జరిగాయి శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత స్వయంభు శ్రీ శంభు లింగేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి శ్రీ కోదండ రామస్వామి



ఆలయంలో రెండవ రోజు దసరా నవరాత్రి ఉత్సవములు వైభవంగా జరిగాయి గ్రామ పంచాయతీ ఆవరణలో శ్రీనగర్ కాలనీ ప్రియా నగర్ కాలనీలో బతుకమ్మ ఉత్స వాలు కనుల పండుగ గ జరిగాయి, అనంతరం స్థానిక చెరువులలో ఘనంగా నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమాలలో వేద పండితులు రాధాకృష్ణమూర్తి ,శర్మ భాను కిరణ్ శర్మ వెంకటరామ శర్మ, శివవిష్ణువర్ధన్శర్మ ,శివ ధనుంజయ శర్మ ,ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు ,వెంకటప్రసాదాచార్యులు వాసుదేవాచార్యులు, శేషు స్వర్ణ యాజి ,వెంకటనారాయణ శివా చార్యులు ,పవన్ కుమార్ చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పంపిణీకి సిద్ధంగా బతుకమ్మ చీరలు

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త:*



స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా "అక్కా చెల్లెళ్లకు రేవంతన్న బతుకమ్మ కానుక" అనే పేరుతో అందిస్తున్న బతుకమ్మ చీరలు మండలాలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మిర్యాలగూడ ఇన్చార్జి ఏపిఎం గుంటి దిలీప్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సహాయ కార్యదర్శి బొలిశెట్టి మధుబాబు గౌడ్ లు తెలిపారు. మంగళవారం వారు స్థానికంగా మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని 15 మండలాలకు 1,42,457 చీరలకు గాను 71, 229 చీరలు అందినట్లు తెలిపారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు తదుపరి ఉత్తర్వులు అందిన వెంటనే ఆయా మండలాలలోని మహిళా సమాఖ్య లకు సరఫరా చేసి తద్వారా మండల పంపిణీ కమిటీ పర్యవేక్షణలో గ్రామస్థాయి పంపిణీ కమిటీలకు అందించనున్నట్లు తెలిపారు.

# వేదమాత గాయత్రి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నేరేడుచర్ల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయం, శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో దేవి నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా మంగళవారం రెండవ రోజు అమ్మవారినివేదమాత, విశ్వ ప్రాణ శక్తి, సమస్త వేదాలకు తల్లి, సకల వేద స్వరూపిణి, అన్ని మంత్రాలకు మూలశక్తి అయిన గాయత్రీ దేవిగా అలంకరించారు. ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసచార్యులు ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని ముక్త, విద్రుమ, హేమ, నీలా, ధవళ వర్ణాలు కలిగిన 5 ముఖాలతో అలంకరించగా శంఖము, చక్రము, గద, అంకుశం ధరించి దర్శనమివ్వగా ప్రత్యేక



పూజ కార్యక్రమాలు నిర్వహించారు, నేరేడుచర్ల పట్టణము మండలంలో తో పాటు పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ఆలయ కమిటీలు అందజేసిన తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ లు కొనతం ఆదిరెడ్డి, రాచకొండ రా కోటేశ్వరరావు, కొణతం



చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, కే సూరిబాబు, కట్ల గణేష్ రెడ్డి, కొణతం రాంరెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, జనార్దన్ రెడ్డి, చిత్తలూరు పెద్ద సైదులు, నిమగడ్డ సుబ్బారావు, తాళ్ల సురేష్ రెడ్డి, భరత్, గంట సైదులు, గరిణె సతీష్, గుంటూరు శీను, గుంటూరు మధు, గరిణెవాసు, భరత్ తదితరులు పాల్గొన్నారు




## నిరుపేదల కు అప్పన్న హస్తం సీఎంఆర్ఎఫ్



నేరేడుచర్ల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

అట్టడుగు బడుగు బలహీనవర్గాల కు నిరుపేదల వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయనిధి అపన్న హస్తమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి అన్నారు, మంగళవారం షేక్ సమీర్ బాబాకు మంజూరైన 60 వేల రూపాయల చెక్కును పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల లోని మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. పేదలు వైద్యం కోసం ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని, అలాంటి కష్ట కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామావత్ పాండు నాయక్ ప్రధాన కార్యదర్శి జంగిలివెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, చింతమల్ల సైదులు ,లక్ష్మయ్య ,మెండే జాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు



హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని టి పి సి సి జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్ల య్య లు అన్నారు. పట్టణం లోని 17 వ వార్డు లో మంగళవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహ కారంతో మంజూరయిన కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ లకు ఆడపడుచులు అందరికీ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పెద్ద ఆసరాగా నిలబడింది అన్నారు. హుజూర్ నగర్ నియోజక వర్గాన్ని వేల కోట్ల రూపా యలతో అభివృద్ధి చేస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్ కి దక్కిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బారాజు, కోల మట్టయ్య, బొడ్డు గోవింద రావు, బంటు సైదులు, బెల్లంకొండ వెంకట్ నారా యణ, పి రామ్మూర్తి, ఇట్టి మల్ల బెంజిమెన్,గంజి శివ, చిన్నం శ్రీనివాస్, రెడ్డి, జానీ భాయ్, సైదమ్మ, సౌమ్య, నాగమణి, లక్ష్మి, పద్మ మంగమ్మ, కుమారి, సక్కు బాయి, విజయ,మల్లమ్మ పాల్గొన్నారు.

## స్వచ్ఛ హుజూర్ నగర్ సాధనకు కృషి మున్సిపల్ కమిషనర్



హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త:

స్వచ్ఛ హుజూర్నగర్ సాధన లక్ష్యంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి, స్వచ్ఛత కార్యక్రమాలు చేపడుతున్నట్లు మున్సిప ల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద స్వచ్ఛతా హి సేవ పరి శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా పట్టణంలో పలుచోట్ల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి స్వచ్ఛత కార్యక్రమాలతో పాటు పరిసరాల పరిశుభ్రత పై చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గుట్ట వద్ద పెరిగిన కంప పిచ్చిచెట్ల తో పాటు అక్కడ ఉన్న చెత్తా చెదారాన్ని శుభ్రం చేసి తొలగించారు. తొలగించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించారు. ఈ కార్యక్ర మం లో శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, కంప్యూటర్ ఆపరేటర్ అక్రమ్ బాబా, శానిటరీ జవాన్లు మున్సి పల్ వర్కర్స్ స్థానికులు పాల్గొన్నారు.

## నరసింహుని నిత్య కళ్యాణం.



మఠంపల్లి. సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం. సహాయ నిధి పథకం

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:

పేద ప్రజలకు అండగా సీఎం సహాయ నిధి పథకం నిలుస్తుం దని



హుజూర్ నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్. సైదా, 19 వ వార్డు ఇంచార్జ్ వల్లపుదాసు కృష్ణ గౌడ్ అన్నారు. పట్టణానికి చెంది న వల్లపుదాసు పద్మ ఆరోగ్య సమస్యల తో ప్రైవేట్ హాస్పటల్ లో వైద్యంకోసం పెద్ద మొత్తం లో ఖర్చు కాగా సీఎం సహాయ నిధి నుండి 57 వేలు మంజూరు కాగా మంగళవారం వార్డులో చెక్కును అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం తో పేదలకు అనేక సంక్షేమ పథ కాలు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు లభిస్తున్నాయని తెలిపారు పట్టణంలోని 11, 19 వార్డు ల అభివృద్ధికి మంత్రి సహ కారంతో కృషి చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్ర మంలో వల్లపుదాసు.రమేష్ గౌడ్ స్థానికులు పాల్గొన్నారు

## వృత్తి విద్యపై విద్యార్థులకు శిక్షణ

గరిడేపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :

మండలంలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు వృత్తి విద్య కోర్సులైన అగ్రికల్చర్ లో భాగంగా మంగళవారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు చదువుతున్న కోర్సుకు సంబంధించిన విషయాలపై అవగాహన పెంపకునేందుకు ఈ శిక్షణలో పాల్గొంటున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె ప్రసన్నకుమారి తెలిపారు. విద్యార్థులు నర్సరీ మేనేజ్మెంట్లో భాగంగా, షెడ్ నెట్, ప్రోట్రేస్, నర్సరీ బెడ్లను విద్యార్థులు పరిశీలించారు. స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ప్రయోగ పూర్వక పరిజ్ఞానం అందించేందుకు విద్యార్థుల కోసం ఇంటర్నెట్ షిప్ నిర్వహిస్తున్నట్లు ట్రైనర్ టి శ్రీను తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై నివేదిక సిద్ధం చేస్తారని ఆయన తెలిపారు.

## జాన్ పహాడ్ రోడ్డులో వంతెన లేక ప్రయాణికుల ఇక్కట్లు

### చిన్న వర్షం వచ్చినా రాకపోకలకు అంతరాయం

నేరేడుచర్ల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని జాన్ పహాడ్ రోడ్డులో లో లెవెల్



కల్వర్టు తో ప్రజలు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, చిన్న వర్షం వచ్చినా కల్వర్టు పై నుండి నీరు ప్రవహిస్తూ రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది, నేరేడుచర్ల, పాలకీడు మండలాలకు ప్రధాన రహదారి, వర్షం కురిస్తే చాలు కల్వర్టుపై నుండి ఉధృతంగా నీరు ప్రవహిస్తుంది. దీంతో సుమారు 60 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ద్విచక్ర, భారీ వాహన చోదకులు ప్రయాణికులు వర్షం వచ్చిన సమయంలో అసౌకర్యానికి గురవుతున్నారు, అంతేకాకుండా కల్వర్టుకు రక్షణ గోడలు లేకపోవడంతో వర్షాకాలం రాత్రి సమయంలో ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు, ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఈ లో లెవెల్ కల్వర్టు స్థానంలో వంతెన నిర్మించి స్థానిక ప్రజల ప్రయాణికుల వాహన చోదకుల ఇక్కట్లు తొలగించాలని కోరుతున్నారు

## 26న తల్లిదండ్రుల సమావేశం

నేరేడుచర్ల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ఈనెల 26వ తేదీన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ తెలిపారు. మంగళవారం కళాశాలలో అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ఇంటర్ బోర్డు కమిషనర్ డిఐఈఓ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులందరూ తమ తమ తల్లిదండ్రులను తీసుకొని కళాశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థులకు కావలసిన వసతులు, సౌకర్యాలు, విద్యా విషయంలో ఏమైనా సందేహాలు సమస్యలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చుపేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమావేశంలో పాల్గొనాలని కోరారు, అధ్యాపకులు అందరూ తమ తమ విద్యార్థుల తల్లిదండ్రులు తో పాటు కళాశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యాపకులు అధ్యాపకేతరసిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలి:కలెక్టర్

**ఆలేరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

వైద్యులు,సిబ్బంది,పేషెంట్ లకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం ఆలేరు మండలం గొలన్ కొండ గ్రామంలో పల్లె దవాఖాన ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రోజు ఓపి ఎంత మంది పేషెంట్లు వస్తున్నారని, వచ్చే పేషెంట్లు ఏ ఇబ్బందులతో వస్తున్నారని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు , ఇటీవల జిల్లాలో లో భారీగా వర్షాలు కురిసాయని,ఆసుపత్రి కి వచ్చిన వారి లో ఏమైనా విష జ్వరాలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని ఈడిడి లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ రోజు ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ దవాఖాన కి సంబంధించిన గర్భిణి ని డెలివరీ అయింది అని ఎంఎల్ ఎచ్ పి తెలిపారు.రెగ్యులర్ గా గర్భిణి స్త్రీలకి



చెకప్ చేస్తున్నారా,పిల్లలకి వ్యాక్సిన్ టైం కి వ్యాక్సిన్ వేస్తున్నారా అని తెలుసు కున్నారు.ఈ పల్లె దావఖానా పరిధిలో ఎంతమంది గర్భిణి స్త్రీలు వస్తున్నా రని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి. ఆంజనేయు లు,ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్,ఎంపీవో అనురాధ పాల్గొన్నారు.




## గాయత్రీ దేవిగా అమ్మవారి అలంకరణ

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి క్షేత్రం అనుబంధ ఆలయమైన శ్రీశ్రీశ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయం శివాలయం లో కొలువుదీరిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల అమ్మవారిని మంగళవారం గాయత్రీ దేవి అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు,అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేయగా ప్రాతకాలంలో శ్రీ లలిత అష్టోత్తర శతనామావళిలు,సప్తశతి పారాయణములు,శ్రీదేవి జపము లు,మధ్యాహ్న పూజ,సాయంత్రం కుంకుమార్చన, నీరాజనం మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి.ఆలయ ఈవో వెంకటరావు ఆధ్వర్యంలో చైర్మన్ నరసింహమూర్తి ఇతర ఆలయ అధికారులు కార్యక్రమం లో పాల్గొన్నారు.మంగళవారం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహ స్వామి వారి క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి.స్వామివారికి ప్రత్యేక మంగళహారతి మంత్రపుష్ప నీరాజన కార్యక్రమాలు నిర్వహించారు.

## కార్మికుడు గణేష్ చొరవతో పాఠశాలకు 150 కుర్చీల విరాళం

**ఆలేరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**




ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన చింతకింది గణేష్ ఉద్యోగం చేస్తున్న చర్లపల్లి ఐకామ్ టెలి ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యాన్ని గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం కుర్చీలు కావాలని కోరగా,స్పందించిన కంపెనీ యాజమాన్యం సుమారు 150 కుర్చీలను విరాళంగా అందజేసింది.ఈ సందర్భంగా టంగుటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ కంపెనీ ప్రతినిధి పాతూరి రామారావు కృతజ్ఞతలు తెలియజేసి, పాఠశాల కోసం కుర్చీలను సమకూర్చిన గణేష్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎలగందు ల రాములు, చింతకింది వెంకట ఋషి,బట్టికాడి శ్రీను, భూపేల్లి రాజు, కల్లెపు శ్రావణ్, షాపురం సంపత్, కందుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు

**తుర్కపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో శ్రీ దుర్గా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారిని గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు గత 11 సంవత్సరాలుగా ఉత్సవాలు నిర్వహిస్తూ గ్రామం లో అమ్మవారికి తొమ్మిది రోజులపాటు వైభవంగా పూజలు నిర్వహిస్తు న్నారు.పూజా కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ రాళ్లబండి లోకేశ్వర చార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం రెండవ రోజు అమ్మవారిని గాయత్రీ దేవి అలంకరణ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.అమ్మవారికి నైవేద్యం గా రవ్వ కేసరి, అల్లం గారెలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో భవానీమాత మాల వేసు కున్న స్వాములు దిలీప్ కుమార్ భవాని, బాల నరసింహ భవాని, బన్నీ భవాని,సాయి భవాని,శివకుమార్ భవాని,శ్రవణ్ కుమార్ భవాని,గ్రామస్తు లు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

**తుర్కపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పిలుపు సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి పశుపోషణ, పప్పు జాతి పశుగ్రాసాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అలంబిక్ కంపెనీ వారు రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాజాపేట పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి,పిలుపుసంస్థ,కోఆర్డినేటర్ కృష్ణ,40 మంది రైతులు పాల్గొన్నారు.

## 25న యాదగిరిగుట్టకు మాజీ మంత్రి హరీశ్ రావు

**స్వామివారి గిరిప్రదక్షిణలో పాల్గొనున్న సిద్దిపేట ఎమ్మెల్యే**

**మీడియాతో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య**

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**



శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన నిర్వహించే గిరిప్రదక్షిణలో మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు పాల్గొననున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలో మీడియాతో మాట్లాడారు.గురువారం తెల్లవారుజామునే 5 గంటలకు గిరిప్రదక్షిణలో పాల్గొని పాదయాత్రగా కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్రెడ్డి పాల్గొంటారని తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతి నిధులు,పార్టీ శ్రేణులు,విద్యార్థి,యువజన విభాగం నాయకులు,నార్మాల్ డైరెక్టర్లు,పాలసంఘం చైర్మన్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి,బీఆర్ఎస్ బీసీ విభాగం మండలాధ్యక్షుడు కవిడే మహేందర్,మాజీ కౌన్సిలర్ బూడిద సురేందర్,కర్రె శేఖర్,మాజీ ఎంపీటీసీ బీర్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంతపురి వాసికి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డులో చోటు

**ఆలేరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూనే తనలాగ నిరుపేద కుటుంబం నుండి స్టేట్ సెంట్రల్ పోలీసు ఉద్యోగాలకు చదివే రెండు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సైనిక గ్రూప్స్ వాట్స్అప్ మాధ్యమం ద్వారా సుమారు 8000 మందికి ప్రోత్సాహన్ని ఉచిత బుక్స్,షూస్, ట్రెనింగ్ వంటివి ఇస్తూ 175 మందికి ఉద్యోగాలు వచ్చేలా చేసినందుకుగాను ఆయన సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు కల్పించారు.ఈ అవార్డు యువజన క్రీడలు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ చేతుల మీదుగా సైనిక గ్రూప్ ఫౌండర్ బండారి ప్రసాద్ ముదిరాజు తీసుకున్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**




యాదగిరిగుట్ట మండలం లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం రెండవరోజు మంగళవారం ని ర్వహించారు.చిన్న గౌరయపల్లి, కమటంగూడెం గ్రామాల ను కలిపే రోడ్డుపై కంకర తేలడం వల్ల రాకపోకలు ఇబ్బంది ని గుర్తించి ఎన్ఎస్ఎస్ వాలంటీ ర్స్ మూడు గ్రూపులుగా ఏర్పడి కంకరపై మట్టి పోసారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమటం రమేష్ , ప్రోగ్రాం ఆఫీసర్ సందిల రాజు , గ్రామ ప్రజలు చింతపండు ప్రభాకర్, శివ, ప్రేమ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం

**రాజాపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గా అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా పలువురు ప్రత్యేక పూజలు,కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.24 దేవతలకు మూలమైన గాయత్రి మంత్రాన్ని జపిస్తే కీర్తి, దివ్య తేజస్సు,సకల సంపదలు,సమస్త శుభాలు కలుగుతాయని అర్చకులు తెలిపారు.అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## అర్వపల్లి పి హెచ్ సి లో క్షయ నిర్ధారణ శిబిరం నిర్వహణ

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్23(ప్రభాత వార్త )*

టిబి ఆక్టివ్ కేసు నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసి అవగాహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 10 మందికి పరీక్షలు చేయడం జరిగింది.ఎవరికైనా టిబి వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే సకాలంలో గుర్తించి చికిత్స అందిందిస్తే పూర్తిగా నయం అయ్యే జబ్బు అని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భూక్యా నగేష్ గారు తెలిపారు. క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి 2025వరకు భారత దేశం నుండి పూర్తిగా నిర్మూలించాలని కోరారు. ఏవారికైనా క్షయ లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశ కార్యకర్తలను,అరోగ్య సిబ్బందినీ సంప్రదించి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.



మధుమేహ వ్యాధిగ్రస్తులు స్థానిక సిబ్బంది వద్ద పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే మందులను వాడి వ్యాధిని అదుపులో ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ. బి నోడల్ పర్సన్ కుంభం.వీరయ్య ,హెల్త్ సూపర్ వైజర్ లలిత, ,ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, హెల్త్ అసిస్టెంట్ జ్యోతి, ఆశ కార్యకర్తలు స్వరూప, అరుణ పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్వపల్లి యస్. ఐ

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్23(ప్రభాత వార్త )*



జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో అర్వపల్లి యస్. ఐ ఈట సైదులు కనకదుర్గ నవరాత్రోత్సవంలో రెండవ రోజు గాయత్రి అవతారంలో వున్న అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం మాజీ ఉప సర్పంచ్ మురళి దంపతులు, రాంబాబు దంపతులు భవాని, మధుకర్, భక్తులు కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది మరియు నేస్తమా యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయత్రీ అమ్మవారి వేశాధారణలోమానేపల్లి తనుశ్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## వెలగని వీధి దీపాలు పట్టించుకోని అధికారులు

*పెన్ పహాడ్, సెప్టెంబర్ 23 ( ప్రభాత వార్త)*

మండలంలోని గ్రామీణ పాలన అస్తవ్యస్తంగా తయారయింది. ప్రజా ప్రతినిధుల కాలం ముగియడంతో గ్రామ పంచాయతీల పాలనను స్పెషల్ ఆఫీసర్స్ కార్యదర్శుల ద్వారా ప్రభుత్వం నడిపిస్తుంది. రాత్రిళ్ళు వీధి దీపాలు వెలగక పోవడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.వీధులు చీకటిమయంగా తయారు కావడంతో పిల్లలు,పెద్దలు, మహిళలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. మండల పరిధిలోని నూర్జహాన్ పేట లో మూడు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని పంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని గ్రామ వాసులు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో చీకటిగా ఉండటంతో బయటికి రావాలంటే భయమేస్తుందని మహిళలు, వృద్ధులు తెలుపుతున్నారు.

## తెలుగు, హిందీ ప్రచారక్ అవార్డు లకు దరఖాస్తుల ఆహ్వానం

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రం తెలుగు హిందీ ప్రచారక్ అవార్డుల గురించి దరఖాస్తు చేసుకొనుట కొరకుమా సంస్థ కథ 24 సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి తెలుగు హిందీ ప్రతిభ పరీక్షలు నిర్వహించి అందులో విజేతలను నగదు బహుమతులను జ్ఞాపికలను ప్రశంసా పత్రాలు అందజేస్తున్నది ఈ ఏడాది 25వ సంవత్సర సందర్భంగా రాజతోత్సవ వేడుకలను నిర్వహిస్తోంది అని మన సంస్కృతి ఎగ్జామినేషన్ డిపార్ట్మెంట్ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ ఎండి మహమూద్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా మన సంస్కృతి నిర్వహిస్తున్న హిందీ తెలుగు ప్రతిభ పరీక్షలు నిర్వహించి తెలుగు హిందీ భాష ప్రచారానికి తోడ్పడే తెలుగు హిందు ఉపాధ్యాయులకు ప్రచారక్ అవార్డు ఇవ్వాలని నిర్ణయించింది ప్రచారక్ అవార్డుతో పాటు 5000 పారితోషకమును జ్ఞాపికను ప్రశంసా పత్రాన్ని ముఖ్య అతిధుల చేతుల మీదుగా ఇచ్చి ఘనంగా సత్కరించాలని సంకల్పించింది ఆసక్తి కలిగిన తెలుగు హిందీ ఉపాధ్యాయులు ఉమ్మడి నల్గొండ జిల్లా పరీక్షల విభాగం కోఆర్డినేటర్ ఎండి మహమూద్ అలీ 9866367419 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## పండగలకు ఊరికి వెళ్ళినప్పుడు ఇంటికి తాళాలు వెయ్యాలి


*తిరుమలగిరి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త*




దసరా పండగ సందర్భంగా ఊర్లకు వెళ్ళవారు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండుగకు వెళ్లేటప్పుడు ఇంటికి తాళాలు వేసి పక్కన వారికి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లయితే రాత్రి సమయాలలో పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాల వారిని అలర్ట్ చేసి దొంగతనాలు జరగకుండా చర్యలు చేపతో వచ్చునని ఆయన సూచించారు. అదే కాకుండా మీరు వాహనాలతో ప్రయాణం చేసేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ.. పరిమిత వేగంలో ప్రయాణించడం మంచిదని ఆయన తెలిపారు మద్యం సేవించి వాహనం నడపరాదు. రాత్రి పూట డ్రైవింగ్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు పండగ సమయంలో దొంగతనాలు, ఆస్తి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారువిలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోని పార్కింగ్ చేయాలి.చెప్పారు సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వెళుతున్నట్లైతే, సమీప పోలీసు స్టేషన్ లలో మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలో నైనా గుర్తించడానికి వీలుగా ఉంటుంది. ఆయన చెప్పారు ప్రజలు ఈ సూచనలు తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతలను కాపాడి పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు.

## సాయిగౌతమి జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులోని సాయి గౌతమి జూనియర్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.విద్యార్థులు,అధ్యాపకులు కలిసి చేసిన కోలాటాలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఆ కళాశాల కరస్పాండెంట్ ఎం.భగవాన్ రెడ్డి, ప్రిన్సిపాల్ వై.లక్ష్మయ్య గౌడ్, డైరెక్టర్ టీ.సోమిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు.బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అని కొనియాడారు.ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు.ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు.తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు.తెలంగాణ ఆడపడుచులు అందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అన్నారు.విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీలో పందుల సైరవిహారం పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది

*తిరుమలగిరి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీలో పందుల బెడుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు మున్సి పాలిటీ అంటే దినదినము అభివృద్ధి చెంది దోమలు పందులు లేకుండా ఉండాలని ప్రజలనుకుంటారు కానీ వాటన్నిటికీ విరుద్ధంగా ఇక్కడ మాత్రం మున్సిపాలిటీలో పందులతో దర్శనమిస్తున్నాయి వీటిపై మున్సిపాలిటీ సిబ్బంది శ్రద్ధ పెట్టడం వల్ల పందులు ఎక్కడ పడితే అక్కడ ఉన్నాయని ప్రజలు అంటున్నారు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య లోపం వల్ల పందులు ఎక్కడ పడితే అక్కడ సైరవిహారం చేస్తున్నాయని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి వీటన్నిటిపై మున్సిపాలిటీ అధికారుల పరిరక్షణ లేకపోవడం వల్లే పందులు ఉంటున్నాయని పందులపై నివారణ ఏమాత్రం తీసుకోకపోవడం వలన ఇలా దర్శనమిస్తున్నాయని వారంటున్నారు ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి పందుల నివారణకు చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

## సీఎంఆర్ చెక్కులు పంపిణీ

*తిరుమలగిరి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయనిధి నుండి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సహకారం తో తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో రెడ్డెబోయిన నరేష్ యాదవ్ కు 32000 వెల రూపాయలు చెక్ నీ అందచేయడం జరిగింది ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చాలామందికి ఆసుపత్రి పాలన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చేతులతో పాటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ ద్వారా సేవలందితున్నాయని ఆయన అన్నారు అట్లాగే రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బలపరిచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాకనాటి విజయ్ గోపాల్ రెడ్డి దండిగ వెంకన్న చిలుకల శ్రీశైలం యాదవ్ పొన్నం వెంకన్న షేక్ భవాని పొడిశెట్టి జగతి సట్టు ముత్తయ్య పులిమాడి అశోక్ దుపటి శంకర్ జెరూపోతుల చంద్రయ్య ఏపూరి బక్కులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి గా దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమా

*తిరుమలగిరి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త.*



దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా రెండో రోజు మంగళ వారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భాస్కర్ చర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాయత్రి దేవి అలంకరణ చేయించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు కమిటీ నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి మండపం వద్ద కుంకుమార్చన

*చౌటుప్పల్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్లో గల కెపిఆర్ నగర్ హెచ్ఎండిఏ వెంచర్ లో కెపిఆర్ నగర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీదేవి శరణాతోత్స వాల ద్వితీయ వార్షికోత్స వంలో భాగంగా శ్రీ దుర్గాదేవి శరణాతోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల శాఖ, ట్రినిటి హై స్కూల్ సహకారంతో పెద్ద ఎత్తున మహిళల తరలివచ్చి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.



అనంతరం మహిళ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య , సెక్రెటరీ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ట్రిని టి స్కూల్ డైరెక్టర్ కేవీపీ కృష్ణారావు, కాలనీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెలగరాజు రెడ్డి , డా.మహిపాల్ రెడ్డి, బొక్క యాదిరెడ్డి ,బొంగు వెంకటేష్, కాలనీ మహిళలు సింగిరెడ్డి రజిత , గంగిరెడ్డి నాగలక్ష్మి ్మ , వెలిగ మమత, బొక్క రామ నరసమ్మ , దీప్తి , కళ్యాణి , బాలమణి, సునీత, బొంగు సునీత, బొంగు వాణి, రేణుక, ప్రభావతి, మామిడి వెంకటమ్మ. పోలోజు జయశ్రీ. బద్దం స్వప్న. సువర్ణ లక్ష్మి ్మ. సంగం ప్రశాంతి. పుట్ట రమణ. తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా పోచమ్మ ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలు

*బీబీనగర్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):*

మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఈదమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రారంభం కాగా మంగళవారం పురోహితులు మాడుగుల శ్రీనివాస్ శర్మ సమక్షంలో గణపతి పూజ, పుణ్యవచనము, యాగశాల ప్రవేశం, అఖండ దీపస్థాపన అంకుర్పణ, పంచగవ్యం, అఖండ నవగ్రహ, వాస్తు, యోగిని, క్షేత్రపాలక సరస్వతి భద్రమండవ స్థాపన, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట హరతి, స్థాపిత దేవతాహవనము, ప్రతిమా శోధనము అమ్మవారులకు శతిషదీయుక్త జలాధివాసము, హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జిల్కపల్లి అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ పండాల రమేష్ గౌడ్, కోశాధికారి కాటమ్ జంగయ్య యాదవ్, ప్రచార శాఖ దోనపాటి



శ్రీనివాస్, కార్యదర్శి సుర్వి బాల్ రెడ్డి, కమిటీ సభ్యులు మన్నే రాజేందర్, కాటం మైసయ్య యాదవ్, కొత్త యాదయ్య, గంట లక్ష్మారెడ్డి, పాందాల భాస్కర్, అమనగంటి వెంకటేష్,సుర్వి మహిపాల్ రెడ్డి, పస్నీరు రాజు, గండు శ్రీశైలం యాదవ్, రాగిరు బాలరాజు గౌడ్, పాండాల శ్రీనివాస్ గౌడ్, కరిశాక నవీన్ కుమార్ గౌడ్, గంటా రాజిరెడ్డి, గోరుకంటి నరేష్, దర్శనం గణేష్, గోరుకంటి వినోద్, జిల్కపల్లి శ్రీనివాస్, మన్నె మల్లేష్, మూటుపురం రాజు, మంద బాలస్వామి, మంద మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ అభివృద్ధి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త :*



గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధ్యక్షులు ఎండి అవైస్ చిస్తి అన్నారు. మంగళవారం జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సమయ పాలన పాటించాలని, గ్రంథాలయ సెస్సు వసూలు, మెంబర్షిప్ డిపాజిట్, గ్రంథాలయ ఆవరణలో పరిశుభ్రత, పాఠకులకు కోరిన పుస్తకాలను వెంటనే ఆన్ డిమాండ్ ద్వారా పంపించుట, బిల్డింగ్ రిపేర్లు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్, జిల్లా గ్రంథాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ అభివృద్ధి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త :*

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధ్యక్షులు ఎండి అవైస్ చిస్తి అన్నారు. మంగళవారం జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సమయ పాలన పాటించాలని, గ్రంథాలయ సెస్సు వసూలు, మెంబర్షిప్ డిపాజిట్, గ్రంథాలయ ఆవరణలో పరిశుభ్రత, పాఠకులకు కోరిన పుస్తకాలను వెంటనే ఆన్ డిమాండ్ ద్వారా పంపించుట, బిల్డింగ్ రిపేర్లు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్, జిల్లా గ్రంథాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు భారీగా తరలిరావాలి

*గుండాల, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త*



వడ్డెర యువజన సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం గుండాల మండల కేంద్రంలో కీలక సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలుమల్లు ఆదేశాల మేరకుగుండాల మండల అధ్యక్షులు అలకుంట్ల రాజు ఆధ్వర్యంలో అనంతరం గ్రామ కమిటీ ఏర్పాటు ఎన్నుకున్నారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వడ్డెర సమాజ ఐక్యత కోసం అక్టోబర్ 10న యాదగిరిగుట్టలో జరగనున్న వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ ఒక చారిత్రాత్మక కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు వడ్డెర కులస్తులు భారీ ఎత్తున తరలివెళ్లి తమ సంఘీభావాన్ని చాటాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కార్మిక సంఘం కార్యదర్శి గొలుసుల బాలరాజు, యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు గొలుసుల కొండయ్య, జిల్లా యువజన ఉపాధ్యక్షుడు అలకుంట్ల రాజు, అనంతారం గ్రామ అధ్యక్షుడు శివరాత్రి స్వామి, ఉపాధ్యక్షుడు కోమిరే మహేష్, అలాగే కులస్తులు శంకరయ్య, యాదగిరి, యాదయ్య, అలకుంట్ల ప్రవీణ్ (యూత్ అధ్యక్షుడు), గుంజ అనిల్, ఎల్లయ్య, ఇద్దయ్య, కిష్టయ్య, శ్రీను, పాపమ్మ, ఇద్దమ్మ, బక్కయ్య, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్



వార్త

## చేనేత రుణమాఫీ కై తహశీల్దార్ కు వినతి

*సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ (ప్రభాతవార్త:*



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చేనేత జన సమాఖ్య జిల్లా శాఖ సంగిశెట్టి లక్ష్మీ ్మనారాయణ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ గారికి చేనేత కార్మికులు అందరూ కలిసి చేనేత రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పత్రికా విలేఖరి సింగం కృష్ణ,గంజి వెంకటేశం,ఏలే నరసింహ్మ,విడం వెంకటేశం,పగిడిమర్రి విష్ణు,గంజి వేణు,వంగరి వెంకయ్య,చేనేత కార్మికులు,తదితర ులు,పాల్గొన్నారు.

## జనగాం లో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

*సంస్థ నారాయణపురం, సెప్టెంబర్ 23 (ప్రభాతవా*



సంస్థాన్ నారాయణపుర్ మండలం, జనగాం గ్రామంలో గత 29 సంవత్సరాల నుండి దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2వరకు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలను సోమవారం సాయంత్రం గ్రామములో ప్రజలందరూ కలిసి బాల త్రిపుర సుందరి అవతారంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దుర్గా యూత్ సభ్యులు నేవతి శ్రీనివాసులు, బొంగు రఘు గౌడ్ , భాస్కర్ రెడ్డి, తోటయ్య చారి, సుభాష్ రెడ్డి, తండ నర్సింహా గౌడ్, వెన్ రెడ్డి రమేష్, బెలిద సుధాకర్, రవి, మాజీ ఉప సర్పంచ్ బెలిద చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, తండ శ్రీను యాదయ్య గౌడ్. భవాని, పారిజాత , భవాని గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన సహస్ర ఫౌండేషన్ చైర్మన్ శివప్రసాద్

*చౌటుప్పల్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా డిసిపి అక్షాంశ్ యాదవ్ ని మంగళవారం ఆయన కార్యాలయంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రమంతా సహస్ర ఫౌండేషన్ చేపడుతున్న పరిసేవ కార్యక్రమంలో గురించి వారికి వివరించారు. చేపడుతున్న కార్యక్రమాలపై సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ ను అభినందించారు. అనంతరం డీసీపీకి హోమియో వ్యాధి నివారణ ఔషధాలు అందించారు. కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎస్పీ

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

:ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు, రోగులకు మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తున్న వైద్యాధికారులకు రక్షణ కల్పిస్తున్నాము జిల్లా ఎస్పీ నర్సింహా తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల భద్రత తనిఖీల్లో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నర్సింహా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భద్రతను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేయాలని ఎలాంటి మెడికో లీగల్ కేసులు నమోదు అయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్ని రకాల సదుపాయాలతో ప్రజలకు ఉచితమైన మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ఇలాంటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏదైనా సమస్య వస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కానీ వైద్యాధికారులపై ఆసుపత్రి నిర్మాణాలపై, వైద్య పరికరాలపై ఎలాంటి దాడులకు పూనుకోవద్దని పరికరాలను ద్వసం చేయవద్దు అని అన్నారు, ఇలాంటి చర్యలు చట్టపరంగా నేరం అని హెచ్చరించారు. వైద్య సహాయం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యాధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. ఆసుపత్రి నందు పనిచేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా సంబంధిత అధికారుల వద్ద పరిష్కరించుకోవాలని ఇలాంటి విభేదాలకు, వివాదాలకు వెళ్ళవద్దని కోరారు.అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో గల పోలీస్ అవుట్ పోస్టును పరిశీలించారు సిబ్బంది ఎల్లప్పుడు



అందుబాటులో ఉండి ఎలాంటి కేసులు నమోదైన వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియపరచాలని రికార్డ్ నందు ప్రతి విషయాన్ని నమోదు చేయాలని సూచించారు, అంబులెన్స్ లకు, ప్రజల వాహనాలకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ చేయించాలని సూచించారు. మెడిపో లీగల్ కేసు నమోదు అయితే వెంటనే పోలీసు వారికి సమాచారం వచ్చేలా వైద్యాధికారులతో సమన్వయంగా పనిచేయాలని దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రణాళిక తయారు చేయాలని సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట స్థానిక డిఎస్పి ప్రసన్నకుమార్ సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య స్పెషల్ బ్రాంచ్ వైద్యాధికారులు డాక్టర్ విజయ్ కుమార్, డా.వినయానంద్ డా.లక్ష్మణ్, డా.మనీషా మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు

## ఉద్యమకారులకిచ్చిన హామీలు అమలు చేయాలి

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్

*చిట్యాలరూరల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త*



:తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు గత ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల, గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాల్లో మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల వివరాలు సేకరించి, వారి కుటుంబ స్థితిగతులను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమరవీరుల కుటుంబాలకు, మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఆదుకుంటామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఉచిత ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వటం, ఉద్యమకారులకు సమరయోధులుగా గుర్తించి, ప్రతి నెల రూ.30వేల గౌరవ వేతనం మంజూరు, ఒక్కో ఉద్యమకారునికి రూ.20లక్షల ప్రమాద బీమా సౌకర్యం, అమరవీరుల పేర స్మృతి వనం ఏర్పాటు, ప్రభుత్వ పథకాల మంజూరీలో మొదటి ప్రాధాన్యత, నామినేటెడ్ పోస్టుల్లో ఉద్యమకారులను నియమించడం, తదితర హామీల అమలుకు వెంటనే కార్యచరణ ప్రారంభించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 22 నెలలైనా హామీలు నెరవేర్చలేదన్నారు. ఉద్యమకారులకిచ్చిన హామీలను దసరా కానుకగా సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జోగు అశోక్, బొడిగె అంజయ్యగౌడ్, జోగు లింగస్వామి పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు భవన కార్మికుల ధర్నా

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:*

కలెక్టరేట్ :భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఇన్ వార్డు సీనియర్ అసిస్టెంట్ నిర్మల కు అలాగే లేబర్ కమిషనర్ అరుణకు కార్మికుల సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అనంతల మల్లయ్య మాట్లాడుతూభవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను కార్మికుల ప్రయోజనాల కోసం వినియోగించకుండా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీకి 346 కోట్లు బదలాయించడం చాలా అన్యాయమని అన్నారు.1996 చట్టం ప్రకారం బోర్డులో ఏదైనా నిర్ణయం చేయాలంటే అడ్వైజరి కమిటీ హామోదంతో చేయాల్సిన అవసరం ఉంటుంది అలాంటిది ఏమీ లేకుండా ప్రభుత్వ స్వార్థంతో నిధులు పక్కదారి పట్టించడం అన్యాయమని అన్నారు. వసూలు సెస్సు నిధులు కార్మికుల పెన్షన్, మరణ సహాయం, ప్రమాద బీమా, విద్యా సహాయం, ప్రసూతి సాయం వంటి ప్రయోజనాలకు వినియోగించాలి గాని ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.15 లక్షల మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డులో




రెన్యూవల్ కోల్పోయారని తక్షణమే వారికి యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వమే రెన్యువల్ చేయించాలని, పెండింగ్ క్లైమూలకు నిధులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్ జిల్లా కోశాధికారి కొత్తపల్లి శివకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెపాక నగేష్ లకావత్ బాలాజీ నాయక్ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి కందుల నాగలక్ష్మి ౖ జిల్లా కమిటీ సభ్యులు కొమర రాజు నార్ల రంగయ్య కొండబోయిన లింగయ్య పాక మహేష్ జలంధర్ మాగి లింగయ్య వెంకటస్వామి యాదగిరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రం నూతన కార్యవర్గం ఎన్నిక

*నల్గొండ, ప్రభాత వార్త, సెప్టెంబరు 23:*

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర సర్వసభ్య సమావేశం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్లో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కమిటీనీ అలాగే నల్లగొండ జిల్లా కమిటీని, చండూరు మండల శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా యానం విజయకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటికాల రవీందర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మేడే రామకృష్ణ, రాష్ట్ర కోశాధికారిగా ఉదావత్ లచ్చిరాం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా బొడ్డు హుస్సేన్, జి. లింగయ్య, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఆర్. కిషన్ నాయక్, నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా ఈసం రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా జి.జగదీశ్వర్, చండూరు మండల శాఖ అధ్యక్షులుగా వేముల సైదులు, ప్రధాన కార్యదర్శిగా శ్యామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 100 మంది జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ జిఓ ఎంఎస్ నెంబర్ 342 ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు రిజర్వేషన్ కల్పించాలని, అడక్వసీ తొలగించాలని, సిపిఎస్ ఉద్యోగులకు రావలసిన డిఎ ఎరియర్స్ వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాల్వాయి వెంకటయ్య, జటావత్ చంద్రుడు నాయక్ , వెంకటయ్య, నామ నాగయ్య, బోయ రాము, అయోధ్య, ఉపేందర్, కరుణాకర్, గోపాల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల అభివృద్ధి బహుజన్ సమాజ్ పార్టీతోనే

*నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 23*



మండల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ ఉమ్మడి జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్పల్లి మండలం శబరి గార్డెన్స్ లో విజయవంతంగా నిర్వహించబడింది. భావి భారత ప్రధానమంత్రి అక్క మాయావతి నాయకత్వాన్ని బలపరుస్తూ సమావేశం ఘనంగా జరిగింది.ఈ సందర్భంలో ప్రత్యేక ఆకర్షణగా పార్టీ గద్దె నిర్మించి, బహుజన్ సమాజ్ పార్టీ జెండాను జోనల్ కోఆర్డినేటర్ కత్తుల కాన్షీరామ్ నాయకత్వంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబహుజన్ సమాజ్ పార్టీ స్థాపన నుండి దేశంలోని పేదలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీలు, బీసీలు, అగ్రవర్ణాల పేదలు – మొత్తం సమాజానికి న్యాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకొని పోరాటం చేస్తోంది.ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన అక్క మాయావతి ఆచరణలో చూపించిన సార్వత్రిక సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి.విద్య, ఉపాధి, ఆరోగ్యం, గృహనిర్మాణం, రిజర్వేషన్ల విస్తరణ వంటి అంశాల్లో బహుజన్ సమాజ్ పార్టీ చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని."సర్వ సమాజ హితం – సర్వ సమాజ ఉద్ధారం" అనే ఆవిష్కరణాత్మక సిద్ధాంతంతో పార్టీ ప్రతి వర్గాన్ని ముందుకు నడిపించేందుకు కృషి చేస్తోందని అన్నారు.నియోజకవర్గంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం బి ఎస్ పి కట్టుబడి ఉందని, ప్రతి గ్రామం – ప్రతి వాడ – ప్రతి కుటుంబం సమాన హక్కులు పొందేలా పోరాటం కొనసాగుతుందని సమావేశంలో హామీ ఇచ్చారు.యువతకు ఉపాధి అవకాశాలు,రైతులకు సరైన ధరలు మరియు సబ్సిడీలు, మహిళలకు భద్రత, గౌరవం మరియు స్వయం ఉపాధి అవకాశాలు,వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక పథకాలు,అన్నీ బహుజన్ సమాజ్ పార్టీ పాలనలోనే సాధ్యమని కార్యకర్తలు గట్టిగా నమ్మకం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న పార్టీ సీనియర్లు, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్క మాయావతి నాయకత్వాన్ని బలపరచాలని, నకిరేకల్ నుండి బీ ఎస్ పి విజయాన్ని సాధించాలని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ లీలిది, సెంట్రల్ కో ఆర్డినేటర్ అతర్ సింగ్, సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ సురేష్ ఆర్య , మరో సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ దయానంద్ రావు , తెలంగాణఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జి మంతపురం బాలన్న , రాష్ట్ర అధ్యక్షులు, మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ అన్న , రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరామకృష్ణ , రాష్ట్ర జనరల్ సెక్రటరీలు చంద్రశేఖర్ ముదిరాజ్ , శ్రీకాంత్ మంచాల ,రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ రాజు విశిష్ట అతిథులుగా హాజరై, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

*నల్లగొండ, ప్రభాతవార్త సెప్టెంబరు 23 :*

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ సంబురాలను రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 25న సాయంత్రం 4 గంటలకు నలగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల గ్రౌండ్లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలలో మహిళలంతా కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ పూజ, బతుకమ్మ ఆట పాట,కోలాటం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం రెడ్డి మహిళా జాగృతి ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల గ్రౌండ్సు పరిశీలించి బతుకమ్మ సంబరాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కొట్టం మధుసూదన్ రెడ్డి,గుజ్జ జగన్ మోహన్ రెడ్డి, అలుగుబెల్లి రామిరెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, గాదె సైదిరెడ్డి,కోట్ల అశోక్ రెడ్డి, కంచర్ల కుంట్ల వెంకట్ రెడ్డి, అలుగుబెల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సన్నాలకు బోనస్ ఎప్పుడో

### కోట్లల్లో పేరుకుపోయిన బకాయిలు
### ఉమ్మడి నల్గొండ జిల్లాలో జమకు నోచుకోని 35 కోట్లు అన్నదాతలకు తప్పని ఎదురుచూపులు

*భువనగిరి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :*

అదును దాటి సీజన్ గడిచిపోయి తిరిగి సేద్యం చేసిన పంటలు చేతికి కందొస్తున్న గత యాసంగి సీజన్ కు సంబంధించిన బోనస్ డబ్బులకు అతిగతి లేకుండా పోయింది. సూర్యాపేట జిల్లాలో కొంతమంది రైతులకు బోనస్ డబ్బులు చెల్లించిన అదే యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ జిల్లాలో ఏ ఒక్క రైతుకు ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్న బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేసిన పాపనా పోలేదు. ఇదిలా ఉంటేఅసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్నరకం వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీ అమలు ఇంకా పూర్తి కాలేదు. యాసంగి సీజన్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో సన్నరకం ధాన్యం పండించిన రైతులందరికీ బోనస్ చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికీ వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు.రైతు సంఘాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఎన్నికల వేదికపై ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, రైతులు అప్పుల బారిన పడకుండా బోనస్ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర రైతు సంఘం సమాఖ్య ప్రధాన కార్యదర్శి దూదిపాల విజయ్ పాల్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు . ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే అంశంపై ప్రభుత్వం వైఖరిని ప్రశ్నిస్తూ, ఖచ్చితమైన టైమ్‌లైన్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాయి.ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని యాదాద్రి భువనగిరి జిల్లా ,నల్లగొండ ,సూర్యాపేట జిల్లాలో సన్న ధాన్యానికి సంబంధించిన బోనస్ డబ్బులు ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్న రైతుల ఖాతాల్లో జమకు నోచుకున్న దాఖలాలు కనిపించడం లేదు . బోనస్ డబ్బుల చెల్లింపులపై జరుగుతున్న జాప్యంపై జిల్లాలో అన్నదాతల నుంచి పెరుగుతున్న ఆగ్రహాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే బోనస్ బకాయిలు క్లియర్ చేయాలని డిమాండ్లు కొనసాగుతున్నాయి .బోనస్ చెల్లింపులు ఆలస్యం అవడం రైతుల ఆర్థిక ప్రణాళికలను దెబ్బతీస్తుండటంతో, ప్రభుత్వం త్వరితగతిన నిధులు విడుదల చేసి రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని రైతు సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.కోట్లలో పేరుకపోయిన బోనస్ బకాయిలు...సీజన్ గడిచిపోయి ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్న అన్నదాతలకు అందాల్సిన బోనస్ డబ్బులకు అతీగతి లేకుండా పోయింది. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో సుమారుగా 35 కోట్లకు పైచిలుకు బోనస్ డబ్బులు చెల్లించకుండా బకాయిలు పేరుకుపోయాయి. నల్లగొండ జిల్లాలో 2551 మంది రైతుల వద్ద సుమారుగా 17,835 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యాన్ని కొనుగోలు చేసినందుకు రైతుల ఖాతాలో 8.91 కోట్ల రూపాయలు జమ చేయాల్సింది ఉంది. అదే సూర్యాపేట జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే అందులో 75 కొనుగోలు కేంద్రాలను సన్న ధాన్యం కొనుగోలు నిర్వాణకు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల ద్వారా 7266 మంది రైతులు దగ్గర సుమారుగా 50854 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదుచేశారు. రైతులకు 25.17 కోట్ల రూపాయలు బోనస్ చెల్లించాల్సి ఉంది. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 367 మంది రైతులు నుంచి 12 91.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేశారు. ఇందుకుగాను 64,58,400 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉంది. వాస్తవ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జూన్ 5న ధాన్యం కొనుగోళ్ళు ముగిసినాయి.

# కాలువకు అడ్డంగా ఉన్న వాటిని తొలగింపు

*బీబీనగర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:*



మండలంలోని మహాదేవపూరం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి తెగిపోయే ప్రమాదం పొంచి ఉండడంతో గ్రామానికి చెందిన పలువురు అధికారులకు మంగళవారం సమాచారం ఇవ్వగా అధికారులు వెంటనే వచ్చి జెసిబి సహాయంతో కాల్వకు అడ్డంగా ఉన్న పైపులను మట్టిని తొలగించారు. పైన ఉన్న గోపాల్ చెరువు,ఎక్క చెరువు, ఊర చెరువు, చింతలచెరువు, ఎల్లమ్మ గడ్డి చెరువు, బీ బీ చెరువుల అలుగులు పోయడంతో పెద్ద ఎత్తున నీరు దిగు రావడంతో నీటి ప్రవాహానికి రహదారి తెగిపోయే ప్రమాదం ఉన్నందున సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి జెసిబి సాయంతో కాల్వలో అడ్డు ఉన్న మట్టిని, పైపులను తొలగించారు. దీంతో కాలువ నీరు సాఫీగా ముందుకు సాగుతూ ప్రవహించింది. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఇ వెంకట ప్రసీద మాట్లాడుతూ కాలువ ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు కలిగించిన వారిపై చర్యలు తీసుకోబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం ప్రభాకర్, ఏఈ నళిని, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, మాధవి, జిపిఓ లు శ్రీనివాస్, మోనిక తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి

### జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి

*భువనగిరి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :*



సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు అడుగులు వేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయతన ఛాంబర్‌లో హైకోర్టు కేసులు, లోకాయుక్త కేసులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్ కేసులు ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులు, అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై తదుపరి చర్యలను సమీక్షిస్తూ నాయబ్ తాసిల్దార్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులు, న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను సమయానికి పరిష్కరించడం అత్యంత ప్రాధాన్యతగా చూడాలని సూచించారు. ప్రతి అధికారుడు వారంవారీగా కేసుల పురోగతిని పరిశీలించి నివేదికలు సమర్పించాలి అని ఆదేశించారు. ముఖ్యంగా హైకోర్టు, లోకాయుక్త మరియు కమిషన్ల నుండి వచ్చిన ఆదేశాలను నిరక్ష్యంల్లో చేస్తే క్రమశిక్షణాత్మక చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.సీఎం ప్రజావాణి ,వారవ్నార ప్రజావాణి కార్యక్రమాల్లో వచ్చిన ప్రజా సమస్యలు వేగంగా పరిష్కారమయ్యేలా నాయబ్ తాసిల్దార్లు , విభాగాధిపతులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా, పారదర్శకత , బాధ్యతాయుత పరిపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో భువనగిరి డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, వివిధ విభాగాల సూపరిండెంట్లు, నాయబ్ తాసిల్దార్లు ,ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నన్ను పోలీసులు తీవ్రంగా కొట్టారు.

### .నా భార్య పట్ల దురుసుగా ప్రవర్తించారు ..



*మిర్యాలగూడ. సెప్టెంబర్ 23 ప్రభాతవార్త*

నన్ను పోలీసులు తీవ్రంగా కొట్టారని, నా భార్య పట్ల కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించారని బాధితుడు సాయి సిద్దు, అతని కుటుంబ సభ్యులు అవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానికంగా బాధితులు విలేఖర్లతో మాట్లాడుతూ దామరచర్ల మండలం కొత్తపేట తండాకు చెందిన దానవత్ సాయి సిద్దు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 9న యూరియా కోసం ఆందోళన జరగగా అక్కడ సిద్దు సోదరుడు, మరో కొందరితో ఘర్షణ జరిగింది. దీంతో ఒకరిపై ఒకరు వాడపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు. ఈ కేసులో సాయి సిద్దు ను పోలీస్ స్టేషన్ కు తరలించి థర్డ్ డిగ్రీ ఉపగించారని, వాడపల్లి ఎస్ఐతో పాటు మరో ఇద్దరు కానిస్టేబుల్ తీవ్రంగా కొట్టారని అవేదన వ్యక్తం చేశారు. కొట్టొద్దని తన భార్య మోనిక కాళ్ళ వేళ్ళ పడిన గర్భిణీ అని చూడకుండా దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. కోర్టులో రిమాండ్ చేసినప్పుడు పెయిన్ కిల్లర్ మందులు మింగించారని జడ్జికి వివరించగా వైద్య పరీక్షల కోసం నల్గొండ ఆసుపత్రికి సిఫారస్ చేశారని తెలిపారు. ఈ విషయంపై హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు చేశామని చెప్పారు. తనను అకారణంగా కొట్టి గాయపరిచిన ఎస్ఐ. పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగేంతవరకు పోరాడతానని చెప్పారు. ఈ విషయంపై ఎస్సై నీ వివరణ తాను ఎవరిని కొట్టలేదని, కావాలనే తనపై ఆరోపణలు చేస్తున్నాడని తెలిపారు.

# వర్షాలకు ఇళ్లు కూలిన పేదలను ఆదుకోవాలి

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

:వర్షాల కారణంగా ఇళ్లు కూలిపోయిన పేదలను గుర్తించి, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆగ్రామ మాజీ సర్పంచ్ బూరుగు కృష్ణవేణి విజయ్ కుమార్ ఇల్లు దెబ్బతిని ఇంటికప్పు కూలిపోయింది. మంగళవారం సీపీఎం నాయకులతో కలిసి వారు అక్కడికి వెళ్లి ఇంటిని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రివేళ ఇంట్లో ఎవరూ లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. పేదల పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు



రాచకొండ శ్యాంసుందర్, సిరిపంగి యాదయ్య, కొంపెల్లి రమేష్, నరేందర్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన ఏజెన్స్ కార్మికుల జిల్లా మహాసభ ను జయప్రదం చేయండి

### .కితేపల్లి మండల కన్వీనర్ ఆది మల్ల సుధీర్.

*..... ప్రభాతవార్తా కేతేపల్లి సెప్టెంబర్*

23 25వ తారీఖున గురువారం రోజున ఉదయం 10గంటలకు దొడ్డి కొమురయ్య భవనం నల్లగొండ లో జరిగే మధ్యాహ్న భోజన పథకం ఏజన్సీ కార్మికుల జిల్లా మహాసభ కు కేతేపల్లి మండలం లోనీ 16 గ్రామ పంచాయతీ లలో పలు గ్రామాలలోని పాఠశాలలో వంటపని చేస్తున్న కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ కేతేపల్లి మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ మధ్యాహ్న భోజన పథకం ఏజన్సీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే సత్యనారాయణ కోరారు. కార్మికులు చాలి చాలని వేతనాలతో నిత్యం బిక్కు బిక్కు మంటూ వంటచేస్తూ భద్రత లేని బతుకులు సాగిస్తున్నారు అప్పులు చేసి పిల్లలకు భోజనం పెడుతున్నారు ప్రభుత్వాలు మాత్రం కార్మికుల బ్రతుకులు గాలికి వదిలేసింది నిరక్ష్యంల్గా వ్యవహరించిన తీరుపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే తమ వైఖరిని మార్చుకొని కార్మికులు పనిచేస్తున్న ప్రదేశం లో అన్ని వస్తులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా నాయకులు పెంజర్ల సైదులు లక్కపాక రాజు మధ్యాహ్న భోజన పథకం ఏజన్సీ కేతేపల్లీ మండల అధ్యక్షురాలు కోనేటి ముత్తమ్మ, వసంత, జ్యోతి, స్వరాజ్యం ,సైదమ్మ ,తది తరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విద్యార్థుల హాజరు శాతం పెంపుకు చర్యలు

నడిగూడెం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలలకు హాజరయ్యేలా ప్రభుత్వము అధికారులు చర్యలు చేపట్టారు. 75 హాజరు ఉన్నవారే పరీక్షలు రాసే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే హాజరు శాతం పెంపుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక యాప్ ద్వారా ఉదయం, సాయంత్రం విద్యార్థుల హాజరు నమోదు చేస్తున్నారు. తరగతి గదుల్లో విద్యార్థుల ముఖాలను చిత్రీకరిస్తున్నారు. ఒక్కొక్కరిని చిత్రీకరించడంతో సమయం తీసుకుంటుంది. సాంకేతిక సమస్యలతో అందరి విద్యార్థుల ముఖాలను గుర్తించలేక వ్యక్తిగతంగా చిత్రీకరించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో అధ్యాపకులకు విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుంది. జిల్లాలో ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 1642 ద్వితీయ సంవత్సర విద్యార్థులు 1883 మంది ఉన్నారు. ఒక గుర్తింపు విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఇప్పటికే 90 మంది రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. అందరికీ ముఖ గుర్తింపు వర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటిని ఇంటర్ బోర్డుకు అనుసంధానం చేసి అక్కడి నుంచి రాష్ట్ర అధికారులు విద్యార్థుల హాజరు విధానాన్ని అధ్యాపకుల బోధన తీరును పరిశీలిస్తున్నారు. విద్యార్థులు తరగతులకు హాజరు కాకపోతే తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. పాఠశాలల్లో మాదిరిగానే కాలేజీల్లో కూడా ముఖ గుర్తింపు విధానాన్ని అమలు చేస్తున్నారు. విద్యార్థులు 75 హాజరు తప్పనిసరిగా ఉండాలి. లేనిపక్షంలో పరీక్షలు రాయడానికి అనుమతి ఇవ్వరు. ముఖ గుర్తింపు మంచి ఫలితాలను ఇవ్వనుంది.

## అనంతగిరిలో ఘనంగా పోషణ మాస కార్యక్రమం

అనంతగిరి సెప్టెంబర్ 23 ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రోజున పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగా ఆధ్వర్యంలో నిర్వహించగా తహశీల్దార్ హిమబిందు, వైద్యాధికారిని పుష్పలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదన్నారు. ప్రతి అంగన్వాడి టీచర్ తన పరిధిలో ఉన్న బాలింతలు, గర్భిణీ లు, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు వంటివి తీసుకోవడం ద్వారా లభించే ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్ మన శరీర రక్షణకు ముఖ్యమైనవని అన్నారు. వీటి గురించి సమాజంలో అవగాహన పెంచి పోషణ లోపం లేని సమాజం నిర్మించడానికి అందరం కృషి చేయాలని తెలియచేశారు. సూపర్వైజర్ మంగ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబరు నెలలో పోషణ మాస వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. పోషకాహార లోపం లేని సమాజం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించామన్నారు. ఇందులో భాగంగా, ఆరోగ్యానికి అవసరమైన ఆహారపు అలవాట్లు, పోషక విలువల గురించి వివరించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు చేశారు. అనంతరం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ కోర్డినేటర్ పరీద్, హెచ్ వో ఉపేందర్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు .



## గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

మునగాల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు కనకదుర్గమ్మ అమ్మవారు గాయత్రి దేవి అవతారము లో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా రెండో రోజు అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా పూజాకార్య క్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో అమ్మవారి కి విశిష్ట పూజలు అందిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ దేవాలయంలో పూజా కార్యక్రమంలో అనంతరం కనకదుర్గ అమ్మవారి జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## వెంకట్రాంపురం లో స్వచ్ఛభారత్

మునగాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండలం అధ్యక్షుడు మైలారిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాల్లో స్వచ్ఛతపై సమిష్టిగా బాధ్యత తీసుకొని ఒక్కొక్కరు ఆచరించినట్లయితేనే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. గ్రామంలోని బొడ్రాయి చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలు చెత్తచెదారాన్ని తీసి శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సిహెచ్ జ్యోతి దొంగరి .నాగజ్యోతి బిజెపి సీనియర్ నాయకులు రుణబోతు. శ్రీనివాస్ రెడ్డి వీరబోయిన .వినోద్ రెడ్డిపల్లి. సైదులు, గుండు. ప్రకాష్ బూత్ కమిటీ అధ్యక్షుడు దొంగరి సత్యం గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజమే టీబీ ముక్త్ భారత్ లక్ష్యం.

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త :



క్షయ రహిత సమాజమే టీబీ ముక్త్ భారత్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగం గా మంగళవారం పట్టణంలోని టౌన్ హాల్ ఆవరణలో ఛాతి ఎక్స్ రే శిబిరాన్ని ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా డాక్టర్ వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ క్షయవ్యాధి త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభిస్తే పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. 2025 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని అన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పో వడం, తేమడలో రక్త జీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే వైద్య పరీక్షలు చేసుకోవాలన్నా రు. మండలంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వ హించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎక్స రే శిబిరంలో 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీ ప్రియ, డాక్టర్ అష్రఫ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, టీబీ కోఆర్డి నేటర్ ప్రసాద్, మాధవరెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, లలిత, మాధవి సూపర్వైజర్ మమత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



చండూరురూరల్,23సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండలంలోగల పుల్లెంల గ్రామంలో రామాలయందగ్గర ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలలోభాగంగా మంగళవారం అమ్మవారిని గాయత్రిదేవిగా అలంకరించి,ప్రత్యేకపూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి మురళిమనోహరరెడ్డి దంపతులు,టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకటరామ్‌రెడ్డి రాజేశ్వరి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి నరేందర్ రెడ్డి,గ్రామ ప్రజలు,భక్తులు,ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## దశరథమ్మ విగ్రహం ఆవిష్కరించిన జగదీష్‌రెడ్డి



చింతపల్లి,23సెప్టెంబర్,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో బిఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి తల్లి కంకణాల దశరథమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆమె విగ్రహాన్ని మంగళవారం మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశరథమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో వారివెంట మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్,చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, మాజీ గ్రంథాలయచైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, కేతావత్ బిల్యా నాయక్, వడత్య రమేష్ నాయక్, టివిఎన్‌రెడ్డి, వల్లా ప్రవీణ్‌రెడ్డి, వెలుగురి వల్లపురెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, చింతపల్లి సుభాష్, పులిరాజ్‌గౌడ్, ఎల్లంకి అశోక్, మైనార్టీ నాయకులు ఖలీద్, వెంకటయ్య, వందనపు ఆంజనేయులు, నిరంజన్, శివర్ల శ్రీను, నట్వ గిరి, తదితరులు ఉన్నారు.

## పోషణ్ అభియాన్ కార్యక్రమం

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణం లోని ఒకటో వార్డ్ దద్దనాల చెరువు, మల్లన్న నగర్, జంగాల గూడెం కాలనీ ల అంగన్వాడి కేంద్రాల ఆధ్వ ర్యం లో పోషణ అభియాన్ లో భాగంగా పోషణ మాసం కార్యక్ మం మంగళవారం మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్ట్ అధికారిణి వెంకటలక్ష్మి , ఏ సి డి పి ఓ లిఖిత లు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చిన తర్వాత వెయ్యి రోజులు చాలా కీలకం కావున వలు జాగ్ర త్తలు తీసుకోవాలని తెలిపారు. పోషక విలువలతో కూడిన ఆహా రం వైద్యుల సూచన మేరకు తీసుకోవాలన్నారు. పోషక విలు వలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సోమమ్మ, మాజీ కౌన్సిలర్ జక్కుల శంబయ్య, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అనీఫ్, అంగన్వాడి టీచర్లు శైల జ, శాంతారాజ్యం, బీబమ్మ, గర్భి ణులు పిల్లల తల్లులు, చిన్నారు లు స్థానికులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలు... బతుకమ్మ ఆటలను విజయవంతం చేయాలి

గరిడేపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :

మండలంలోని వెలిదండ గ్రామంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు, బతుకమ్మ ఆటలను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రజిత కోరారు. వెలిదండ గ్రామంలో మంగళవారం జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కబడ్డీ పోటీలకు, బతకమ్మ ఆటలను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. ఈ ఆటల పోటీలను అందరి సహకారంతో విజయవంతం చేసేందుకు మహిళలందరూ కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మేకల ధనమ్మ, గండు విజయ కుమారి, అలవాల రాజేశ్వరి, ఎలుగురి కోటమ్మ, చనగాని సూరమ్మ, ఎల్లమ్మ, మంగమ్మ, బేబీ, గోవర్ధన, సరస్వతి, ఆదిలక్ష్మి , నాగేంద్ర, జయమ్మ, ఉషారాణి, అంజలి, రమ్య, సావిత్రమ్మ, ప్రియాంక, నాగమణి, పాపమ్మ, లక్ష్మి , చంద్రమ్మ, ముత్తమ్మ, వెంకమ్మ, లచ్చమ్మ, రేణుక, లక్ష్మి , లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.